ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
YADADRI BHUVANAGIRI
మంగళవారం, 07 జనవరి 2025



## దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాలో మార్గంలో దోపిడీ వ్యవస్థను ఉర్మ్మాలిస్తాం

ఆలేరు, జనవరి 06 (ప్రజాజ్యోతి):
దీర్ఘకాలికంగా దోపిడీ, పీడనలతో నలిగిపోతున్న పీడిత ప్రజానీక విముక్తి అనేది ఒక్క దీర్ఘకాలిక సాయుధ ప్రజా యుద్ధ పంథా మార్గం ద్వారానే సాధ్యపడుతుందని, వేళ్ళూనుకొని ఉన్న దోపిడీ వ్యవస్థను నాశనం

మిగతా 3లో..

- కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి వర్ధంతి సభ లో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ జెవి చలపతిరావు
- సభా కార్యక్రమము లో మాట్లాడుతున్న చలపతిరావు, గోవర్ధన్, సంధ్య
- స్మారక సభలో సాంస్కృతిక ప్రదర్శనలు
- టంగుటూరులో ర్యాలీగా బయలుదేరిన పార్టీ శ్రేణులు




# డిండి ఎత్తిపోతలకు ప్రభుత్వం సిద్ధం..

## 1789 కోట్లకు ప్రభుత్వ ఆమోదం

- తర తరాలుగా కృష్ణా నీటి కోసం ఎదురు చూస్తున్న మునుగోడు ప్రజలు
- ప్రాజెక్టు పూర్తయితే రెండు జిల్లాల్లో మూడున్నర లక్షల ఎకరాలకు సాగు నీరు
- మునుగోడు ప్రజలలో రేకెత్తుతున్న సాగునీటి ఆశలు
- ఈసారైనా ప్రాజెక్టు పూర్తయ్యేనా...!?

సంస్థాన్ నారాయణపురం, జనవరి 06, (ప్రజాజ్యోతి) :
డిండి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన ఆమోదం తెలపడంతో దేవరకొండ, మునుగోడు నియోజకవర్గ ప్రజలలో ఆశలు రేకెత్తుతున్నాయి. ఇటీవల రాష్ట్ర మంత్రివర్గ సమావేశంలో డిండి ఎత్తిపోతల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన మంత్రివర్గం ఆమోదం వేసింది. ఈ ప్రాజెక్టు మంజూరుకు నల్లగొండ జిల్లా మంత్రులు ఎన్ ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి సత్ఫలితాలు సాధించినట్లుగా ప్రజలు భావిస్తున్నారు. ఇందులో మునుగోడు, దేవరకొండ ఎమ్మెల్యేలు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, బాలు నాయక్ సైతం ఎంతో కృషి చేశారు. తరతరాలుగా ఫ్లోరిన్ నీటి బాధతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు డిండి ఎత్తిపోతలతో ఉపశమనం లభిస్తుందని ఆశపడుతున్నారు. 1789 కోట్లతో నిర్మించబోయే ఈ ప్రాజెక్టు వల్ల ఉమ్మడి మహబూబ్నగర్, నల్లగొండ జిల్లాల పరిధిలో మూడున్నర లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని ప్రభుత్వం అంచనా వేస్తున్నది.

2 లో




# అడ్డూ, అదుపు ఏది?

## నగరం నడిబొడ్డులో నయా మద్యం దుకాణం

- జనావాసాంలో.. నిషా వ్యాపారం
- చిన్న గొందిలో చికాకులు ఎన్నో
- ఉదయం మొదలు రాత్రి వరకు ఆన్ డ్యూటీ
- ఓవైపు ట్రాఫిక్... మరోవైపు మత్తు కిక్
- నిబంధనలకు లోబడే మద్యం దుకాణం నడుస్తుందా.?
- అందరి అధికారుల పరిమిషన్లు ఉన్నట్లేనా..!



హుజూర్ నగర్ జనవరి 06 (ప్రజా జ్యోతి)
గాంధీబొమ్మ సెంటర్గా స్థానికులు పిలుచుకునే ఈ సెంటర్ నందు మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. వీరికి తోడు అదే సెంటర్ నందు స్టఫ్ అందించేందుకు చిన్నపాటి మిర్చి బండి దుకాణాలు. మొత్తం మీద ఉదయం నుంచి రాత్రి వరకు హడావుడిగా ఉండే ఈ సెంటర్ లో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం స్థానికులను ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది.హుజూర్ నగర్ మండల పరిధిలోని చిన్న చిన్న గ్రామాలకు వెళ్లడానికి ప్రధాన రహదారి కూడా ఇదే కావడంతో పాటు, ఇరుకుసందులో మద్యం దుకాణం ఏర్పాటు వల్ల స్థానికులతోపాటు, ఈ దారిలో రాకపోకలు సాగించే వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతుతున్నారు. ముఖ్యంగా మహిళలు, యువతలు చీకటి పడిన తరువాత ఈ రోడ్డు వెంట నడవాలంటేనే

మిగతా 2లో..

నగరానికి దూరంగా ఉండాల్సిన మందు దుకాణాలు నేడు నగరం నడిబొడ్డున తిష్ట వేశాయి. డబ్బే ధ్యేయంగా మందుబాబులే వారి మనీగా ఆలోచిస్తూ ఎక్కడో దూరంగా ఉండాల్సిన మందు దుకాణం నేడు నగరం నడిబొడ్డులోని గాంధీ పార్క్ లో వెలిసింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా బార్ అండ్ వైన్ షాపులు ఏర్పాటు చేసుకోవడానికి పర్మిషన్లు మంజూరు చేయడంతో నూతనంగా షాపులను తీసుకున్నవారు ట్రాఫిక్ నిబంధనలతో సంబంధం లేకుండా వారి ఇష్టానుసారంగా నగరం నడిబొడ్డున నయా నిషా దుకాణంఏర్పాటు చేశారు. ఒక పక్క బంగారం షాపులు,మరోపక్క కిరాణా షాపులు చుట్టూ నివాసాలు. రోజూ ఎంతోమంది బాటసారులు ద్విచక్ర వాహనదారులు ఈ మార్గం గుండ నుంచి వెళ్లివస్తుంటారు.



## సిఎంకు కృతజ్ఞతలు తెలిపిన సిపిఐ ప్రతినిధి బృందం

నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:
డిండి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపి 1800 కోట్లు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సిపిఐ ప్రతినిధి బృందం కృతజ్ఞతలు తెలిపింది. ఫ్లోరైడ్ తో జీవచ్ఛవాలుగా కరువు ఎడారితో ఉన్న మునుగోడు, దేవరకొండ నియోజకవర్గం సాగు, తాగునీరు అందించే దిండి ఎత్తిపోతల పథకానికి రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ మిగతా 2లో..



## 18 ఏళ్ళు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలి

- ఎవరి పేరైన లేనట్లయితే తిరిగి ఓటరు గా నమోదు చేసుకోవచ్చు
- చనిపోయిన వారి పేర్లను ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలి
- జిల్లా లో 1506236 మంది ఓటర్లు
- నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి

2 లో

ఓటరు జాబితా ప్రత్యేక సవరణ లో భాగంగా సోమవారం తుది ఓటరు జాబితాను ప్రచురించి నప్పటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు నమోదుకు అర్హత ఉన్న వారందరినీ ఓటరుగా నమోదు చేయాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకు రాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి అన్నారు. సోమవారం అమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఓటరు నమోదు అధికారులతో ఓటరు జాబితా లో ఈపి, జెండర్ రేషియోలు, తుది ఓటరు జాబితా ప్రచురణ పై సమీక్ష నిర్వహించారు.

# 18 ఏళ్ళు నిండిన వారిని ఓటరుగా నమోదు చేయాలి

## ఎవరి పేరైన లేనట్లయితే తిరిగి ఓటరు గా నమోదు చేసుకోవచ్చు

## చనిపోయిన వారి పేర్లను ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలి : జిల్లా లో 1506236 మంది ఓటర్లు

## నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకురాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి

**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** ఓటరు జాబితా ప్రత్యేక సవరణ లో భాగంగా సోమవారం తుది ఓటరు జాబితాను ప్రచురించి నప్పటికి 18 సంవత్సరాలు నిండి ఓటరు నమోదుకు అర్హత ఉన్న వారందరినీ ఓటరుగా నమోదు చేయాలని నల్గొండ జిల్లా ఓటరు జాబితా పరిశీలకు రాలు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాల మాయా దేవి అన్నారు. సోమవారం అమె నల్గొండ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో నల్గొండ, సూర్యాపేట జిల్లాలో ఓటరు నమోదు అధికారులతో ఓటరు జాబితా లో ఈపి, జెండర్ రేషియోలు, తుది ఓటరు జాబితా ప్రచురణ పై సమీక్ష నిర్వహించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మే-





రకు సోమవారం అన్ని పోలింగ్ కేంద్రాలు, తహసిల్దార్ కార్యాలయాలు, ఆర్డిఓ కార్యాలయాలు, అలాగే జిల్లా కలెక్టర్ కార్యాలయంలో తుది ఓటరు జాబితాను ప్రచురించడం జరిగిందని, ఓటర్లు వారి పేర్లు ఓటరు జాబితాలో ఉన్నాయో లేదో పరిశీలించు కోవచ్చని ఆమె తెలిపారు.ఒకవేళ ఓటరు జాబితాలో ఎవరి పేరైన లేనట్లయితే తిరిగి ఓటరు గా నమోదు చేసుకోవచ్చని, అంతేకాక 18 సంవత్సరాలు పూర్తయి ఓటరు నమోదుకు అర్హత కలిగి ఉండిన ప్రతి ఒక్కరూ ఓటరు గా నమోదు చేసుకోవచ్చని తెలిపారు.ఓటరు నమోదు అధికారులు మరోసారి ఓటరు నమోదు చేయాలని, చనిపోయిన వారి పేర్లను ఓటర్ లిస్ట్ నుండి తొలగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె జిల్లా ఓటరు జాబితాలో జెండర్ రేషియో, ఈపి రేషియోలను రాష్ట్ర సరాసరితో సరిపోల్చి చూసారు. కాగా నల్గొండ జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో కలిపి మొత్తం 15 లక్షల 6236 మంది ఓటర్లు ఉండగా, అందులో 7 లక్షల 42,559 మంది పురుష ఓటర్లు, 7 లక్ష ల 63,550 మంది మహిళా ఓటర్లు ,127 మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు. అలాగే 543 మంది సర్వీస్ ఓటర్లు ఉండగా, అందులో 518 మంది పురుష ఓటర్లు,25 మంది మహిళ సర్వీస్ ఓటర్లు ఉన్నట్లు అధికారులు ఓటరు జాబితా పరిశీలకురాలుకి వివరించారు. అంతకు ముందు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఓటరు జాబితా పరిశీలకురాలు,రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవికి కలెక్టర్ కార్యాలయం వద్ద పూల మొక్కను అందచేసి స్వాగతం పలికారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, నల్గొండ, సూర్యాపేట జిల్లాల ఓటరు నమోదు అధికారులు, ఆర్డీవోలు, తదితరులు హాజరయ్యారు.

# అడ్డా, అదుపు ఏది?

మొదటిపేజీ తరువాయి..

గాంధీబొమ్మ సెంటర్‌గా స్థానికులు పిలుచుకునే ఈ సెంటర్ నందు మద్యం దుకాణం ఏర్పాటు చేశారు. వీరికి తోడు అదే సెంటర్ నందు స్టఫ్ అందించేందుకు చిన్నపాటి మిర్చి బండి దుకాణాలు. మొత్తం మీద ఉదయం నుంచి రాత్రి వరకు హడావుడిగా ఉండే ఈ సెంటర్ లో మద్యం దుకాణం ఏర్పాటు చేయడం స్థానికులను ఆశ్చర్యాన్ని గురిచేస్తుంది.హుజూర్ నగర్ మండల పరిధిలోని చిన్న చిన్న గ్రామాలకు వెళ్లడానికి ప్రధాన రహదారి కూడా ఇదే కావడంతో పాటు, ఇరుకుసందులో మద్యం దుకాణం ఏర్పాటు వల్ల స్థానికులతోపాటు, ఈ దారిలో రాకపోకలు సాగించే వారు తీవ్ర అసౌకర్యానికి గురవుతుతున్నారు. ముఖ్యంగా మహిళలు, యువతలు చీకటి పడిన తరువాత ఈ రోడ్డు వెంట నడవాలంటేనే భయపడిపోతున్నారు.నిబంధనల ప్రకారం విద్యా సంస్థలు, మత సంబంధమైన ప్రార్థనా మందిరాల సమీపంలో మద్యం దుకాణాలను ఏర్పాటు చేయకూడదు. కానీ హుజూర్ నగర్ గాంధీ పార్క్ సెంటర్లో మద్యం దుకాణదారులకు ఎలాంటి నిబంధనలు పట్టవు
ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, అధికారులు స్పందించి గాంధీ పార్క్ సెంటరు వద్ద ఉన్న మద్యం దుకాణాన్ని వేరే ప్రదేశానికి తరలించాలని స్థానికులు విజ్ఞప్తి చేస్తున్నారు.

**మద్యం దుకాణాన్ని మార్చివేయాలి..**
**బచిమంచి వేంకటేశ్వర్లు**
**కనకదుర్గ దేవాలయం ట్రస్ట్ మెంబర్**

నివాస ప్రాంతాల మధ్య మద్యం దుకాణాలను ఏర్పాటు చేయడం వల్ల మహిళలు, యువతులు, బాలికలు తీవ్ర అసౌకర్యం చెందుతున్నారు. కావున సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులు స్పందించి తక్షణమే గాంధీ పార్క్ సెంటర్ వద్ద ఉన్న మద్యం దుకాణాన్ని మరొక చోటికి మార్చివేయాలని కోరారు.

**వివరణ ...**

వివరణ సేకరణ కొరకు ఎక్సైజ్ సీఐ నాగార్జున రెడ్డికి ఫోన్ చేయగా తాన ఫోన్ అందుబాటులోకి రాలేదు




# డిండి ఎత్తిపోతలకు ప్రభుత్వం సిద్ధం..

మొదటిపేజీ తరువాయి..


పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు లో భాగంగా చేపట్టబోయే డిండి ఎత్తిపోతలకు ఏదుల రిజర్వాయర్ నుంచి నీటిని తరలించేందుకు ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది. ప్రతి సంవత్సరం వరదల సమయంలో 60 రోజులపాటు రోజుకు అర టీఎంసీ చొప్పున 30 టీఎంసీల కృష్ణ జలాలను తరలించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నది. డిండి ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేస్తే ఆ నీరు శివన్నగూడెం ప్రాజెక్టుకు చేరనున్నది. ఈ ప్రాజెక్టుల నీటితో మునుగోడు నియోజకవర్గం సస్యశ్యామలం అయ్యే అవకాశం కనిపిస్తున్నది. ఎన్నో ఏళ్లుగా తరతరాలుగా ఫ్లోరిన్ నీటితో ఇబ్బందులు పడుతున్న మునుగోడు ప్రజలకు కృష్ణ నీరు అందడం వల్ల ఫ్లోరిన్ నీటి బాధ నుంచి తప్పించుకునే అవకాశం ఏర్పడనున్నది. భవిష్యత్తు తరాలకు సాగునీరు ఫ్లోరిన్ రహిత తాగునీరు అందే అవకాశాలు మెండుగా ఉన్నాయి.

### దేవుడిపైనే మునుగోడు రైతుల భారం

మునుగోడు ప్రాంత ప్రజలు ఇప్పటివరకు దేవుడు పై భారం వేసి వ్యవసాయం తో పంటలు సాగు చేస్తున్నారు. ప్రతి సంవత్సరం కురిసే వర్షాలతో చెరువుల్లోకి నీరు చేరడం, భూగర్భ జలాలు పెరిగి బోరుబావుల్లో నీరు చేరడంతో పంటలు పండిస్తున్నారు. గత మూడు సంవత్సరాలుగా సరియైన వర్షాలు కురియక పోవడంతో చెరువులోనూ వర్షపు నీరు చేరలేదు. దీనితో వరి పంటల సాగు సగానికి సగం తగ్గిపోయాయి. వర్షాలపై దేవుడిపై భారం వేసి రైతులు ప్రతి సంవత్సరం ఎదురుచూపులు చూడడం తప్ప ఏమీ చేయలేని నిస్సహస్థితిలో ఉండిపోతున్నారు. ప్రాజెక్టులు లేక సాగునీటి అవకాశాలు లేక రైతన్నలు నిరాశ నిస్పృహల్లో కొట్టుమిట్టాడుతూ వ్యవసాయ రంగాన్ని కొనసాగిస్తున్నారు. లక్షల రూపాయలు పెట్టుబడులు పెట్టి బోర్లు వేసి విద్యుత్తు కనెక్షన్లను ఏర్పాటు చేసుకొని పంటలు పండించడం మునుగోడు రైతులకు కత్తిమీది సాముగా మారిపోయింది. ఓవైపు ఫ్లోరిన్ నీటితోనే సహవాసం చేస్తూ కాళ్లు చేతులు వంకర్లు తిరిగినా తప్పనిసరి పరిస్థితుల్లో అదే నీటిని తాగుతూ వస్తున్నారు. వ్యవసాయం దేవుడిపై భారంగా మారిపోయింది. మునుగోడు రైతులు జూదమాడినట్లుగానే వ్యవసాయాన్ని చేస్తూ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. డిండి లిఫ్ట్ ఇరిగేషన్ తో పాటు ఈ ప్రాజెక్టులు పూర్తయితే సాగునీరు పుష్కలంగా వచ్చే అవకాశాలు ఉన్నాయి. ప్రాజెక్టులు పూర్తి అయితే ప్రజలకు కొంత ఉపశమనం లభించే అవకాశం కనిపిస్తున్నది.

### శివన్న గూడెం నుంచి మరో లిఫ్టు తప్పదా..!

డిండి లిఫ్ట్ ఇరిగేషన్ పూర్తయి శివన్న గూడెం ప్రాజెక్టు లోకి కృష్ణా జలాలు చేరినా సంస్థాన్ నారాయణపురం మండలంలోని అన్ని గ్రామాలకు సాగునీరు రావాలన్నా మరో లిఫ్టును ఏర్పాటు చేయాల్సిన పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఈ లిఫ్టుతో రాచకొండ గుట్టల్లో మరో రిజర్వాయర్ ను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నదని ఈ ప్రాంత ప్రజలు భావిస్తున్నారు. రాచకొండ గుట్టల్లో నుంచి కాలువల ద్వారా కింది భాగంలోని గిరిజన తండాలు, గ్రామాలలోని చెరువులకు నీటిని మళ్లించి చెరువులను నింపాల్సిన అవసరము ఉన్నదని ఇక్కడి ప్రజలు వివరిస్తున్నారు. లేదంటే సంస్థాన్ నారాయణపురం మండలంలోని సగం గ్రామాలకు సాగునీరు అందే అవకాశం లేకుండా పోయే ప్రమాదం ఉందని ప్రజలు భావిస్తున్నారు. ప్రభుత్వం ఈ విషయం ఆలోచించాలని కోరుతున్నారు.



### సాగునీటి పై ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమీక్షలు

మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పలుమార్లు సాగునీటి ప్రాజెక్టులపై నీటిపారుదల శాఖ అధికారులతో సమీక్షలు నిర్వహిస్తూ వస్తున్నారు. గతంలో మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డితో పాటు సమీక్షా సమావేశాల్లోనూ పాల్గొని మునుగోడు సాగునీటి ప్రాజెక్టులు పూర్తిచేయాలని సూచిస్తూ వచ్చారు. రాష్ట్ర మంత్రివర్గం దిండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును పూర్తి చేయడానికి ముందుకు రావడంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కృషి కూడా ఉన్నదని కాంగ్రెస్ నాయకులు వివరిస్తున్నారు. ప్రాజెక్టు మంజూరు చేయించినందుకు మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డికి కాంగ్రెస్ నేతలు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.

ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మంగళవారం, 07 జనవరి 2025

# దీర్ఘకాలిక ప్రజా యుద్ధ పంథాలో మార్గంలో దోపిడీ వ్యవస్థను ఉర్మూలిస్తాం

మొదటిపేజీ తరువాయి..

చేయాల్సిందేనని అందుకు ప్రజలను సన్నద్ధం చేయడానికి పార్టీ శ్రేణులు, నాయకత్వం ముందుకు సాగాలని సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు,రాష్ట్ర అధికార ప్రతినిధి కామ్రేడ్ జెవి చలపతిరావు అన్నారు.ఆలేరు మండలం లోని టంగుటూరు లో సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు,రైతాంగ ప్రతిఘటన పోరాట అమర యోధుడు కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి 36 వ వర్ధంతి బహిరంగ సభను పెద్ద ఎత్తున నిర్వహించారు.ఈ సభ కార్యక్రమానికి ముందు గ్రామంలో ఎర్ర జండాల రెపరెపలతో భారీ ప్రజా ప్రదర్శన నిర్వహించారు.కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి స్మారక స్థూపం వద్ద ఏ ఐ కే ఎం ఎస్ రాష్ట్ర అధ్యక్షులు కామ్రేడ్ మామిడాల బిక్ష పతి జెండాను ఎగురవేశారు.

కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి విగ్రహానికి జిల్లా కార్యదర్శి ఆర్ జనార్ధన్, పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.

కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి అంటే ఒక నక్సల్బరీ,ఒక శ్రీకాకుళం,ఒక తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం,ఒక ముష హరీ పోరాటమని గుర్తు చేశారు. నక్సల్బరీ పోరాట పంథాలో మార్క్సిజం - లెనినిజం మావో ఆలోచన విధానం వెలుగులో బలమైన ప్రజా,రైతాంగ పోరాటాలను నిర్మించిన గొప్ప విప్లవ ప్రజా నాయకుడు కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి అని,ప్రజల కోసం ప్రజా విముక్తి కోసం పోరాడిన కమ్యూనిస్టు విప్లవ కారున్ని రాడికల్స్ హత్యచేయడం అంటే ప్రజా విముక్తి కి సాగే పోరాటాలను అడ్డుకోవడమేనని,దోపిడీ వర్గాలకు ఆనందాన్ని కలిగించడం,మరింత దోపిడీ,పీడనలను చేయడానికి పాలకులకు సహాయ పడడమేనని,ఇది విప్లవ ప్రతిఘటన అని అన్నారు.

సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కె.గోవర్ధన్, పీ ఓ డబ్ల్యూ జాతీయ కన్వీనర్ కామ్రేడ్ వి సంధ్య లు మాట్లాడుతూ,కేంద్రంలో మోడీ బీ జే పీ ప్రభుత్వం మతం పేరుతో దేశంలో మారణహోమం సృష్టించి ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తుందని,హైదరాబాద్ బుక్ ఫెయిర్ లో హిందూ మతానికి వ్యతిరేఖ బుక్స్ ను ఎందుకు అమ్ముతున్నారనే కారణంతో వీక్షనం పత్రిక ఎడిటర్ ఎన్ వేణుగోపాల్ పై ఆర్ ఎస్ ఎస్ కు చెందిన మతతత్వ వాదులు దుర్భషలాడుతూ,దాడులు చేయడానికి పూనుకోవడం తదితర అనేక అప్రజాస్వామిక చర్యలకు,దుర్మార్గాలకు పాల్పడుతున్నదని,ప్రజల ఆలోచన విధానం ను తప్పుదోవ పట్టించడానికి హిందూ మతాన్ని రాజకీయాలకు ఉపయోగిస్తూ లౌకిక ప్రజాస్వామ్య విలువలకు,పద్ధతులకు భిన్నంగా వ్యవహరిస్తూ,ప్రస్తుత రాజ్యాంగం స్థానంలో మనువాదంతో కూడిన రాజ్యాంగాన్ని తేవడానికి శతవిధాల ప్రయత్నం చేస్తుందని, ఆ విధంగా రాజ్యాంగ పొందుపర్చిన ఆ మాత్రం స్వేచ్ఛ,కనీస హక్కులను కూడా లేకుండా చేసి ప్రజల భావ ప్రకటన స్వేచ్ఛను,ప్రజాస్వామిక హక్కులను కాలరాస్తుందని అన్నారు.

రాష్ట్రంలో కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికలలో చేసిన ఆరు గ్యారెంటీలను అమలు చేయకపోగా,రైతుల ముఖ్యంగా గిరిజనుల భూములను దౌర్జన్యంగా గుంజుకొని పార్మాసీ కంపెనీలకు అప్పజెప్పడం జరుగుతుందని, మా భూములను ప్రాణం పోయినా వదులబోమని ప్రజాస్వామ్య బద్ధంగా పోరాడుతున్న ప్రజలపై తీవ్ర నిర్భందం ప్రయోగించడం,అక్రమ అరెస్టులు,తీవ్ర చిత్ర హింసలకు గురి చేయడం జరుగుతుందని, హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సాగుతున్న ప్రజా పోరాటాలను కాంగ్రెస్ అణిచివేస్తుందని ఆరోపించారు.

ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కట్టా సమ-రసింహారెడ్డి,కామ్రేడ్ కట్టా నర్సింహారెడ్డి జీవిత సహచరి కట్టా అరుణ,పార్టీ, ప్రజా సంఘాల నాయకులు ఇక్కిరి సహదేవ్, బేజాడి కుమార్,ఆర్.సీత,కల్లెపు అడవయ్య, గడ్డం నాగరాజు, మామిడాల సోమయ్య,కొత్త పేట వీరమల్లు, కల్లెపు శంకర్,సురేష్, చిర బోయిన రాజయ్య, యెలగందుల సిద్దులు, ఇక్కిరి సిద్దులు, బర్మా బాబు ఒగ్గు మల్లయ్య రాచకొండ ఉదయ్, జాలపు భిక్షం రెడ్డి, కూకట్ల భిక్ష పతి, కల్లెపు నరసింహులు, కల్లెపు చంద్రయ్య, ఇక్కిరి నరసింహులు, నల్ల నర్సింగరావు, ఇక్కిరి సంపత్, తమ్మడి అంజయ్య, ఐల యాకయ్య, చిరబోయిన కొమురయ్య మామిడాల బాల మల్లేష్ ఎర్ర మల్లేష్ పాకాల నరేష్ కొమ్మిడి గోపాల్ రెడ్డి, గోవిందు పరమేష్, వంగాల మధుసూదన్ రెడ్డి, చిరుబోయిన బాలయ్య, వంగాల నరసింహారెడ్డి, మామిడాల ప్రవీణ్, మామిడాల మధు, మామిడాల సురేష్, మామిడాల భానుచందర్, ఇక్కిరి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.









# ఐర్లాండ్‌తో భారత్ మూడు వన్డేల సిరీస్

## భారత మహిళల క్రికెట్ జట్టును ప్రకటించిన బీసీసీఐ

ఐర్లాండ్‌తో జరిగే మూడు వన్డేల సిరీస్‌కు భారత మహిళల క్రికెట్ జట్టును ప్రకటించారు. స్మృతి మంధాన సారథ్యంలోని ఈ సిరీస్‌కు భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) జట్టును ఎంపిక చేసింది. దీప్తి శర్మ వైస్ కెప్టెన్‌గా ఎంపికైంది. జనవరి 10 నుంచి రాజ్‌కోట్‌లో భారత్, ఐర్లాండ్ మధ్య సిరీస్ జరగనుంది. ఆ తర్వాత చివరి రెండు మ్యాచ్‌లు జనవరి 12, 15 తేదీల్లో జరగనున్నాయి. అన్ని మ్యాచ్‌లు నిరంజన్ షా స్టేడియంలో జరుగుతాయి. టీమిండియా రెగ్యులర్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్, స్టార్ బౌలర్ రేణుకా సింగ్ ఠాకూర్‌లను ఈ సిరీస్‌కు దూరంగా ఉంచారు. ఇద్దరికీ విశ్రాంతి ఇచ్చారు. భారత్ ఇటీవల స్వదేశంలో వెస్టిండీస్‌తో వన్డే, టీ20 సిరీస్‌లు ఆడి రెండింటిలోనూ విజయం సాధించింది. ఇందులో హర్మన్‌ప్రీత్, రేణుక ఇద్దరూ ఆకట్టుకున్నారు. ఐర్లాండ్ సిరీస్ కోసం సయాలీ సత్‌ఘరే రూపంలో టీమిండియాలో కొత్త ముఖాన్ని చేర్చారు. ముంబైకి చెందిన ఈ ఆల్‌రౌండర్, గత ఏడాది ఇండియా ఎతో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లింది. సయాలీతో పాటు రాఘవి బిష్త్ కూడా అంతర్జాతీయ క్రికెట్‌లోకి అరంగేట్రం చేసే అవకాశం ఉంది. వెస్టిండీస్‌తో ఆడిన టీమిండియా ఆటగాళ్ల నుంచి హర్మన్‌ప్రీత్, రేణుక మాత్రమే తప్పుకున్నారు. గత నెలలో వెస్టిండీస్‌తో స్వదేశంలో జరిగిన సిరీస్‌లో హర్మన్‌ప్రీత్ మోకాలికి గాయమైంది. ఈ గాయం కారణంగా ఆమె తొలి రెండు టీ20 మ్యాచ్‌లు ఆడలేకపోయింది. ఆమె మూడో టీ20లో తిరిగి జట్టులోకి వచ్చింది. ఆ తర్వాత 3 మ్యాచ్‌ల %వాణ×% సిరీస్‌లో జట్టుకు నాయకత్వం వహించింది. ఈ ఏడాది మహిళల ప్రపంచకప్ 2025కి భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. దీనికి ముందు స్వదేశంలో రెండు వన్డే సిరీస్‌లు ఆడాల్సి ఉంది. వీటిలో ఐర్లాండ్ మొదటిది. ఆ తర్వాత, ఫిబ్రవరిలో జరిగే మహిళల ప్రీమియర్ లీగ్‌లో ఆటగాళ్లు బిజీ కానున్నారు. జూన్-జూలైలో టీ20, వన్డే సిరీస్‌ల కోసం అతడు ఇంగ్లండ్‌లో పర్యటించాల్సి ఉంది. ఆ తర్వాత సెప్టెంబర్‌లో ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్‌ని కలిగి ఉంది. దీని తర్వాత ప్రపంచకప్‌నకు భారత్ ఆతిథ్యం ఇవ్వాల్సి ఉంది. అక్టోబర్‌లో ఈ టోర్నీ జరగాల్సి ఉంది.

ఐర్లాండ్‌తో భారత మహిళల క్రికెట్ జట్టు..

స్మృతి మంధాన (కెప్టెన్), దీప్తి శర్మ (వైస్ కెప్టెన్), ప్రతీకా రావల్, హర్లీన్ డియోల్, జెమిమా రోడ్రిగ్స్, ఉమా చెత్రీ (కీపర్), రిచా ఘోష్ (కీపర్), తేజల్ హస్బానిస్, రాఘవి బిష్త్, మిన్ను మణి, ప్రియా మిశ్రా, తనుజా కన్వర్, టిటాస్ సాధు , సైమా ఠాకోర్, సయాలీ సత్ఘరే.




# భారతీయ ఆటగాళ్లపై ప్లేస్‌పై సర్వత్రా చర్చ

ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ కి సమయం ముంచుకొస్తోంది. ఈ టోర్నమెంట్ లో భారత్ తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా, మొత్తం ఎనిమిది జట్లు కప్ కోసం పోటీపడుతున్నాయి. భారత్ గ్రూప్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత ఫిబ్రవరి 23న హైవోల్టేజ్ ఇండియా పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత మార్చి 2న న్యూజిలాండ్‌తో చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది.



అయితే ఈ టోర్నీలో భారత జట్టులో ఎవరెవరు ఉంటారన్న దానిపై పుకార్లు షికార్లు చేస్తున్నాయి. కెప్టెన్ రోహిత్ శర్మనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే టీ20 ప్రపంచకప్ తర్వాత రోహిత్ శర్మ కెప్టెన్సీ ఖరారైంది. ఛాంపియన్స్ ట్రోఫీ, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను అతని నేతృత్వంలోనే ఆడనున్నట్లు ప్రకటించారు. కానీ టెస్టుల్లో వెనకబడిన భారత్ ఇప్పుడు క్వాలిఫై అవుతుందా లేదా అన్నది సందిగ్ధంలో పడింది. ఇదిలా ఉంటే ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎలా ఎంపిక చేస్తారనే దానిపై ఆరా తీస్తున్నారు. రోహిత్ శర్మ తో పాటు విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా జట్టులో ఉ ఒడటం దాదాపు ఖాయం. అయితే ఈ టోర్నీ కోసం ఒకరి పేరు బాగా వినిపిస్తోంది సాగుతోంది. అతనే శ్రేయాస్ అయ్యర్.. గత కొన్ని రోజులుగా ఈ ఆటగాడు టీమిండియాలో లేడు. భారత జట్టులో రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రేయస్ దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. వచ్చిన అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ భారీగా పరుగులు సాధిస్తున్నాడు. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలోనూ సెంచరీ తో మెరిశాడు. కాగ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. ఒకవేళ ఈ సిరీస్‌లో శ్రేయస్ ఎంపికైతే ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడుతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. విజయ్ హజారే ట్రోఫీలో పుదుచ్చేరిపై శ్రేయాస్ అయ్యర్ 133 బంతుల్లో 137 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ఇందులో 16 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. స్పోర్ట్‌స్టాక్ నివేదిక ప్రకారం, %×జజ% ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం జట్టును ప్రకటించడానికి చివరి తేదీ జనవరి 12. అయితే బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఒకరోజు ముందుగా అంటే జనవరి 11న భారత జట్టును ప్రకటించే అవకాశం ఉంది. ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరుగుతోంది. గత 2017 ఎడిషన్‌లో ఫైనల్‌లో భారత్‌పై పాకిస్తాన్ విజయం సాధించింది.

# టైక్వాండో విజేతలను అభినందించిన ఎస్సై

## విజేతలకు ఘన సన్మానం

## -తైక్వాండో పోటీలలో గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం



**చండూరు: చండూరు జనవరి 6 (ప్రజా జ్యోతి)** మున్సిపాలిటీ కేంద్రంలోని గాంధీజీ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు ఆదివారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన ఉమ్మడి నల్గొండ జిల్లా టైక్వాండో ఛాంపియన్‌షిప్ పోటీలలో పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబర్చి Md.రేయాన్ 8 వ తరగతి బంగారు పతకం, ఎన్.మధుశ్రీ 7వ తరగతి రజిత పతకం మరియు బి. అనన్య కాంస్య పతకాలను సాధించి తమ సత్తా చాటారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా లోని వివిధ ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు సుమారుగా 200 మంది విద్యార్థులు పాల్గొన్నారు. విజేతలకు చండూర్ ఎస్సై నార్సింగ్ వెంకన్న గౌడ్ శాలువాలు కప్పి, మెడల్స్ ను మరియు సర్టిఫికేట్లను అందచేసి అభినందించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ రాబోయే రోజుల్లో విద్యార్దులు రాష్ట్ర స్థాయి, జాతీయ మరియు అంతర్జాతీయ వేదికలపై ఇదే స్ఫూర్తితో విజయాలు సాధించి పాఠశాలకు, అధ్యాపకులకు, తల్లిదండ్రులకు గొప్ప పేరు తీసుకురావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ ఆత్మరక్షణ కోసం మరియు శారీరక దృఢత్వం కోసం టైక్వాండో విద్యార్థులకు చాలా ఉపయోగపడుతుందని, మా పాఠశాలలో విద్యార్థులకు అన్ని రంగాల్లో నైపుణ్యం పెంచే శిక్షణ ఇవ్వడం జరుగుతుందని మరియు వారిలో ఆత్మస్థైర్యం పెంచడానికి వివిధ వేదికలపై జరిగే కార్యక్రమాల్లో వారిని పంపడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపల్స్ సత్యనారాయణ మూర్తి, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, గణేష్, కోచ్ రమేష్ తదితరులు పాల్గొని చిన్నారులను అభినందించి, ఆశీర్వదించారు.

# అన్ని రంగాల్లో బీసీలకు దామాషా ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి

## - బంటు వెంకటేశ్వర్లు

**మిర్యాలగూడ, జనవరి 07,( ప్రజాజ్యోతి ):** జనాభా దామాషా ప్రకారం బీసీలకు అన్ని రంగాలలో రిజర్వేషన్లు కల్పించాలని బీసీ సంక్షేమ సంఘం పట్టణ అధ్యక్షుడు బంటు వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. సోమవారంబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సరం - 2025 కాలమాణిని పట్టణంలోని స్థానిక అమరవీరుల స్థూపం వద్ద బీసీ సంక్షేమ సంఘం నాయకులు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మట్లాడుతూ ఈ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నిండాలని, ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. బీసీల జనాభా దామాషా ప్రకారం అన్ని రంగాల్లో రిజర్వేషన్లు పెంచాలని అయన అన్నారు.ఈ కార్యక్రమంలో గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ , ఎర్రబెల్లి దుర్గయ్య, దోనేటి శేఖర్, చెందిన బోయిన జయమ్మ, జానపాటి రవి, మండలి సావిత్రి, కుమ్మరి కుంట్ల సుధాకర్, పోలగాని శంకర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



# గ్రామీణ రోడ్ల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

* మండలంలో చురుగ్గా సంక్షేమ పథకాలు అమలు
* ఏడాదిలో రూ.1300 కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా ప్రగతి సుమాలు

ఎమ్మెల్యే మందుల సామేల్



**తుంగతుర్తి, జనవరి 6, (ప్రజా జ్యోతి);** గ్రామీణ రోడ్ల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెల్ అన్నారు. ప్రభుత్వ పాలన పగ్గాలు చేపట్టి ఏడాది కాలంలో ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన హామీ మేరకు తుంగతుర్తి మండలం లో ఒక్కొక్కటి నెరవేరుస్తూ ప్రజలకు స్వేచ్ఛాయుత పాలనను అందించడమే లక్ష్యంగా ఎమ్మెల్యే సామెల్ కొనసాగి స్తున్నారు. అందులో భాగంగా మండల పరిధిలోని సంగం నుండి నూతనకల్ వరకు 12 కోట్లతో మంజూరైన బీటీ రోడ్డు పనులకు సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేయడమే కాకుండా స్వతహాగా జెసిబి ఎక్కి పనులు ప్రార ంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... సీఎం రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో ప్రజా పాలన కొనసాగుతుందని తెలిపారు. ప్రజా శ్రేయ స్సు ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. 10 సంవత్సరాలు పరిపా లించిన గత పాలకులు ఈ ప్రాంతాన్ని వెనుకబాటుకు గురి చేశారని మండిప డ్డారు. నేడు అధికారంలోకి వచ్చి రేవంత్ రెడ్డి ప్రజా పాలన కొనసాగిస్తూ కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంద న్నారు. నేను ఎమ్మెల్యేగా అయ్యిన ఏడాది కాలంలో సుమారు రూ.13 వందల కోట్లతో నియోజకవర్గ వ్యాప్తంగా అభివృద్ధి పనులు చేపట్టినట్లు తెలిపా రు.ఎన్నికల ముందు రైతులకు ఇచ్చిన హామీ మేరకు రూ.2 లక్షలు రుణమాఫీ చేసి చూపించామన్నారు. కొన్ని సాంకేతిక కారణాలవల్ల కొంతమంది రైతులకు రుణమాఫీ కాలేదని, వారందరికీ కూడా రుణమాఫీ వర్తింప చేస్తామని తెలిపారు. ఈ తుంగతుర్తి మండలాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోవ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తీగల గిరిధర్ రెడ్డి,ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి డిసిఎంఎస్ డైరెక్టర్ తుంగతుర్తి సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు, కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ జిల్లా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు,రాష్ట్ర నాయకులు సామ అభిషేక్ రెడ్డి, సుంకరి జనార్ధన్, రేగటి రవి,మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న, ఎంపీడీవో శేషు కుమార్,పంచాయతీరాజ్ డిఈ లింగా నాయక్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, నాయకులు కలకోట్ల మల్లేష్, మారగాని వెంకటయ్య, గౌతమ్ రెడ్డి,నల్లు రామచంద్రారెడ్డి, దాయం ఝాన్సీ రాజిరెడ్డి, దాసరి శ్రీను,యూత్ కాంగ్రెస్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమాధులు కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలి



**భువనగిరి,జనవరి 6(ప్రజాజ్యోతి)** పట్టణంలోని 29వ వార్డు తాతానగర్ ముదిరాజ్, గంగపుత్ర కులస్థుల స్మశానవాటికలో ఆదివారం రాత్రి ముదిరాజ్ కులస్తుల సమాధులను కూల్చిన వారిపై చర్యలు తీసుకోవాలని ముదిరాజ్ సంఘం నాయకులు సోమవారం కలెక్టర్, ఏసీపీలకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా భువనగిరి మున్సిపల్ మాజీ చైర్మన్ పెంట నర్సింహా, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శాగంటి నర్సింహా, నాయకులు గుర్రాల మల్లేష్, గంగపుత్ర సంఘం నాయకులు నర్ల నర్సింగ్ రావులు మాట్లాడుతూ తాతానగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా స్మశాన వాటికలో మా తాత ముత్తాతల కాలం నుండి చనిపోయిన మా కులస్థులను అట్టి స్మశాన వాటికలో అంత్రక్రియలు / ఖననం చేస్తున్నామని చెప్పారు. పూర్వికుల సమాధులు కూడా ఈ స్మశాన వాటిక ఉన్నాయన్నారు. స్మశాన వాటిక స్థలాన్ని ఆక్రమించుకొనుటకు మందాడి లక్ష్మిరెడ్డి తండ్రి పద్మారెడ్డి, వీరికి సంబంధించిన వ్యక్తులు కలిసిప్రయత్నాలు చేస్తున్నారని ఆరోపించారు. వీరి ప్రయత్నాలలో భాగంగా వారు కొంత మంది వ్యక్తులతో కలిసి సుమారు 50-60 సమాధులు కూల్చి వేశారని చెప్పారు. ఆదివారం రాత్రి స్మశానంలో జేసిబి TS15EE1496 పని చేస్తూ కనబడగా పోలీసులకు సమాచారం ఇచ్చినట్టు చెప్పారు.పూర్తి విచారణ చేపట్టి సదరు స్మశాన వాటికను అక్రమంగా ఖబ్జా చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గుర్రాల శ్రీనివాస్, గుర్రాల దశరథ, ఏలూరు బిక్షపతి జిన్న కృష్ణ,గుర్రాల కిష్టమ్మ, గుర్రాల శ్రీనివాస్,గుర్రాల శివ నాగేందర్, గుర్రాల నాగరాజు లక్ష్మయ్య, శ్రీశైలం, వెంకటేష్ పాల్గొన్నారు.

# పేదలకు డబుల్ ఇండ్లు పంపిణీ చేయాలంటూ సబ్ కలెక్టర్ కు సిపిఎం వినతి



మిర్యాలగూడ, జనవరి 07,( ప్రజాజ్యోతి ):డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు వెంటనే పంపిణీ చేయాలని సీపీఎం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిఏఓ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇటీవల సిపిఎం బృందం డబల్ బెడ్ రూమ్ ఇండ్లను పరిశీలించామని అక్కడ అనేక సమస్యలు ఉన్నాయని తెలిపారు. గత ప్రభుత్వం పేదల కోసం డబుల్ బెడ్రూం ఇండ్లు నిర్మించిందని అందులో 90 శాతం నిర్మాణ పనులు పూర్తయ్యాయని తెలిపారు. ఆ ఇండ్ల వద్ద మౌలిక సదుపాయాలు రోడ్లు డ్రైనేజీ మంచినీరు కరెంటు సరఫరా లేకపోవడంతో పాటు లబ్ధిదారులకు ఎంపిక చేసిన ఇండ్లు పంపిణీ చేయకపోవడంతో ఆ ఇండ్లు శిధిలావస్థలో చేరుకున్నాయని తెలిపారు. ఆ ఇండ్ల వద్ద వెంటనే మౌలిక సదుపాయాలు కల్పించి, పెండింగ్ పనులు పూర్తి చేసి అర్హులైన పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత ప్రభుత్వం పేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామని ప్రకటించినదని, ఇప్పటికే నిర్మించి ఉన్న డబుల్ బెడ్రూం ఇండ్లను అర్హులైన పేదలకు పంపిణీ చేయాలన్నారు. గతంలో గుర్తించిన లబ్ధిదారులకైనా ఇవ్వాలని లేని పక్షంలో కొత్తగా మళ్లీ లబ్ధిదారులను గుర్తించి వెంటనే పంపిణీ చేయాలని సూచించారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, జిల్లా నాయకులు రవి నాయక్, రాగిరెడ్డి మంగా రెడ్డి, ఆయూబ్, నాయకులు ఉన్నంవెంకటేశ్వర్లు, గుణగంటి రాంచంద్రు, కోడి రెక్క మల్లయ్య, లక్ష్మీ నారాయణ, కోన్ రెడ్డి వెంకట్ రెడ్డి, మంద రాజు,శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గౌడ సంక్షేమానికి కృషి చేస్తా

*** గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం అధ్యక్షులు మండవ ఉపేందర్**



**కోదాడ టౌన్, జనవరి 6 (ప్రజాజ్యోతి):** గౌడ సంక్షేమానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం కోదాడ డివిజన్ అధ్యక్షులు మండవ ఉపేంద్ర అన్నారు. కోదాడలో జరిగిన జనరల్ బాడీ సమావేశంలో ఈ ఎన్నిక జరిగినట్లు ఆయన పేర్కొన్నారు. నాపై నమ్మకం ఉంచి నన్ను డివిజన్ కమిటీకి అధ్యక్షుడిగా ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగుల సంఘం పక్షాన అదే విధంగా కుల సంఘం పక్షాన నిరంతరం పోరాటం చేస్తానన్నారు. ప్రభుత్వం నుండి ఉండేటటువంటి సంక్షేమ పథకాలు గౌడ కులస్తులకు అందించాలని ఆ దిశగా ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తామన్నారు. నూతనంగా గౌడ ఉద్యోగ సంక్షేమ సంఘం డివిజన్ అధ్యక్షులుగా ఎన్నికైనందును తోటి ఉద్యోగ మిత్రులు గౌడ కుల సంఘం నాయకులు ఘనంగా ఆయన సత్కరించారు. అదేవిధంగా గౌడ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులుగా ఎన్నికైన బెల్లంకొండ గోవర్ధన్ అభినందించారు. ప్రధాన కార్యదర్శిగా కోదాడ పట్టణం శ్రీనగర్ ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కొండ శ్రీనివాసరావు ఎంపికయ్యారని తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు గౌడ ఉద్యోగులు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు ఎన్నికైనటువంటి అభ్యర్థులను అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**కనీస వేతనం 26 వేల రూపాయలు అందించాలి**

**కోదాడ టౌన్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ అవుట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ పలువురు కార్మికులు సోమవారం మున్సిపల్ కమిషనర్ రమాదేవిను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మికులు ప్రధాన సమస్యలను వారి దృష్టికి తీసుకువెళ్లారు. పురపాలక సంఘం లో గత చాలా సంవత్సరాలుగా చాలీ, చాలని వేతనాలతో పనిచేస్తున్నామని పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా కార్మికుల వేతనాలు పెరగక దుర్భరమైన జీవితం గడుపుతున్నామని తెలిపారు. ప్రభుత్వం కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కోరారు. అదేవిధంగా పెండింగ్లో ఉన్న పీఎఫ్ బకాయిలను జమ చేయాలని కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు కొమ్ము. నాగేశ్వరరావు,కార్యదర్శి కుడుముల. గోపి, నాగరాజు ,సురేష్, ధనమ్మ, లింగమ్మ, నాగమణి, కమలమ్మ,సుంకర నాగరాజు, దాసు, వీరేశం తదితరులు పాల్గొన్నారు.



# సమాజంలో నైతిక విలువలు పెంపొందించాలి



**డీఎస్పీ శ్రీధర్ రెడ్డి**

**మదీనా తుల్ ఉలూమ్ మదర్సా ఆధ్యాత్మిక చైతన్యానికి పునాదిగా నిలిచింది**

**ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా మెంబర్...మౌలానా అబూ తాలిబ్ రహమాని**

**మదీనా తుల్ ఉలూమ్ మదర్సా**

**భారీ బహిరంగ సభకు కదం తొక్కిన ఆధ్యాత్మికవేత్తలు**

**చారిత్రాత్మకంగా నిలిచిపోనున్న మదీనా తుల్ ఉ లూమ్ మదర్స స్వర్ణోత్సవాలు**

**కోదాడ టౌన్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** విద్యా సంస్థలు సమాజంలో నైతిక విలువలు పెంపొందించేందుకు కృషి చేయాలని కోదాడ డిఎస్పి శ్రీధర్ రెడ్డి అన్నారు. ఆదివారం రాత్రి కోదాడ పట్టణ పరిధిలోని దుర్గాపురంలో మదీనా తుల్ ఉలూం మదర్స స్వర్ణోత్సవాల సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. విద్యార్థుల్లో బాల్యం నుండే విజ్ఞానంతో పాటు సమాజం పై అవగాహన కల్పించాలన్నారు. మదీనా తుల్.. ఉలూమ్ మదర్స చక్కని నడవడికతో కూడిన ఆధ్యాత్మిక సామాజిక విద్యను అందించి ఉభయ రాష్ట్రాల్లో పేరు ప్రఖ్యాతలు పొందడం కోదాడకే గర్వకారణం అన్నారు. గత 50 ఏళ్లుగా మదర్ స ను స్థాపించి ఉచిత వసతితో విద్యను అందిస్తున్న పాఠశాల వ్యవస్థాపకులు అబ్దుల్ ఖాద్రి రాషాదీ, మౌలానా అహ్మద్ నద్విలు అభినందనీయులన్నారు. మరో ముఖ్య అతిథి ఆల్ ఇండియా ముస్లిం పర్సనల్ లా నంబర్ మౌలానా అబూ తాలిబ్ రహమానీ మాట్లాడుతూ కోదాడలో గత 50 ఏళ్లుగా ఆధ్యాత్మిక సామాజిక విద్యను అందిస్తూ విరాజిల్లుతున్న మదర్స ఆధ్యాత్మిక సామాజిక చైతన్యానికి పునాదిగా నిలిచిందని కొనియాడారు. సమాజంలో ధర్మరక్షణ ఆధ్యాత్మిక విద్యాసంస్థలతోనే జరుగుతుందన్నారు. లోక కళ్యాణం కోసం ఆధ్యాత్మిక సంస్థలు విద్యార్థుల్లో నైతిక విలువలను పెంపొందించి పరిపూర్ణమైన వ్యక్తులుగా తయారు చేయాలన్నారు. జాతీయ సమైక్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు మదర్సాలో గత 50 ఏళ్లుగా వందలాది మంది విద్యార్థులు హాఫీజ్ కోర్సులు పూర్తి చేయడం అభినందనీయమన్నారు .పేదల కోసమే విద్యాసంస్థను ఏర్పాటు చేసి లాభాపేక్ష లేకుండా ధర్మరక్షణ కోసం సమాజ బాగు కోసం కృషి చేస్తున్న మౌలానా అబ్దుల్ ఖాదిర్ రషాది ఆదర్శప్రాయులన్నారు మదర్సాలో విద్య పూర్తి చేసిన విద్యార్థులు మదర్సా యొక్క ఔన్నత్యాన్ని కాపాడాలన్నారు. ఈ సందర్భంగా ఖురాన్ లోని సమాజ హిత అంశాలను ఆయన ప్రస్తావించారు గత రెండు రోజులుగా అంగరంగ వైభవంగా జరుగుతున్న స్వర్ణోత్సవాలకు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ముస్లింలు, పూర్వ విద్యార్థులు భారీగా తరలివచ్చారు. మదర్సా మైదానం మొత్తం జనంతో కిటకిటలాడింది అర్ధరాత్రి వరకు ఆధ్యాత్మిక ప్రసంగాలు అల్లాను కీర్తిస్తూ పాడిన స్తోత్రాలు సబికుల్లో ఉత్సాహాన్ని రేకెత్తించాయి నిర్వాహకులు అహ్మద్ మౌలానా నదివి మాట్లాడుతూ మదర్సా స్వర్ణోత్సవాలు కోదాడలో చారిత్రాత్మకంగా నిలిచిపోతాయి అన్నారు. ఈ సందర్భంగా వందలాది మందికి అన్నదానం నిర్వహించారు.

# మున్సిపల్ కమిషనర్కి,కలెక్టర్కి ధన్యవాదములు తెలిపిన బిఆర్ఎస్ నాయకులు

*** నాలాపై ఆక్రమణలు తొలగించిన కమిషనర్**

*** నాలా లోపల కట్టిన దిమ్మెలను కూల్చకపోవడం పై పలు అనుమానాలకు తావిస్తుంది**

*** ఆక్రమణలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు**



**భువనగిరి,జనవరి 6(ప్రజాజ్యోతి):** భువనగిరి పట్టణంలోని ఖాజీ మహేల్లా చౌరస్తాలో నాలా పైన అక్రమ నిర్మాణం చేస్తున్నారని స్థానికులు,బిఆర్ఎస్,పార్టీ నాయకులకు తెలుపగా అట్టి విషయాన్ని,జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే స్పందించిన కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు ఆక్రమ నిర్మాణాన్ని కూల్చివేయమని ఆదేశించగా వెంటనే స్పందించిన కమిషనర్ మున్సిపల్ సిబ్బందిని ఆక్రమణ జరిగిన చోటుకి పంపించి ఆక్రమ నిర్మాణాన్ని తొలగించడం జరిగింది.ఈ సందర్బంగా బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ మాట్లాడుతూ నాలాపై అక్రమ,నిర్మాణాలు జరుగుతు న్నాయని,అధికారులకు తెలిపిన వెంటనే చర్యలు తీసుకొని అట్టి అక్రమ నిర్మాణాలు తొలగించిన అధికారులకు బి ఆర్ ఎస్ పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలపడం జరిగిందని అన్నారు. అలాగే ఎవరైనా నాలాలపై ప్రభుత్వ భూములపై అక్రమ నిర్మాణాలు చేపట్టిన వారిపై కూడా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

# తైక్వాండో పోటీలలో గాంధీజీ విద్యార్థుల ప్రభంజనం



*** ఆత్మరక్షణ కోసం తైక్వాండో దోహదపడుతుంది..**

***తైక్వాండో విద్యార్థులను అభినందించిన ఎస్ఐ శోభన్ బాబు**

***విజేతలకు ఘన సన్మానం**

**నాంపల్లి, జనవరి,,06(ప్రజాజ్యోతి):** తైక్వాండో నేర్చుకోవడం వలన విద్యార్థులకు ఆత్మరక్షణ పెరగడంతో పాటు,శారీరక దృఢత్వానికి దోహదపడుతుందని నాంపల్లి ఎస్సై మొగుళ్ళ శోభన్ బాబు అన్నారు. ఈ నెల 5వ తేదీ ఆదివారం నాడు ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి తైక్వాండో ఛాంపియన్ షిప్ పోటీలు భువనగిరి నందు జరిగినవి. ఇట్టి పోటీలలో నాంపల్లి మండల కేంద్రానికి చెందిన గాంధీజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు పాల్గొని, ఉత్తమ ప్రతిభ కనబరిచి, పథకాలను సాధించారు. పథకాలు సాధించిన విద్యార్థుల్లో కె. విగ్నేష్ ఐదవ తరగతి బంగారు పతకం, కె వర్షిత ఆరో తరగతి, ఎం. అర్జున్ మూడవ తరగతి, ఎం.ఓలీవ్ శ్రేష్ట ఆరవ తరగతి, ఎస్కే. ఆఫ్రిద్ 5వ తరగతి సిల్వర్ మెడల్స్ ను, వి. సాత్విక ఆరో తరగతి, ఎం మణికంఠ 5వ తరగతి, జి. ప్రణవ్ ఆరో తరగతి, ఎస్కే. అజ్మల్ ఆరో తరగతి, పి.అకిర నందన్ ఆరో తరగతి, ఎస్. వర్షిత ఆరో తరగతి, వి. శ్రీమాన్ 4వ తరగతి, కె.యాదగిరి మూడో తరగతి, జె. సుశాంత్ మూడో తరగతి విద్యార్థులు వున్నారు. పథకాలను సాధించిన విద్యార్థులకు సోమవారం నాడు నాంపల్లి ఎస్సై శోభన్ బాబు మెడల్స్ ను, సర్టిఫికెట్స్ లను అందించి, శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ భవిష్యత్తులో విద్యార్థులు జాతీయస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పథకాలను సాధించి నాంపల్లికి, చదువుకున్న పాఠశాలకు, కన్న తల్లిదండ్రులకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆశించారు. ముఖ్యంగా ఆడపిల్లలు ఆత్మ రక్షణ కోసం తైక్వాండో నేర్చుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు, డైరెక్టర్లు సరికొండ వెంకన్న, కర్నాటి నాగరాజు, ప్రిన్సిపల్స్ వెంకటేశ్వర్లు, రామేశ్వరి, ట్రైనర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## 25 కేజీల బియ్యం, కిరాణం సరుకులను అందజేసిన వల్లెపు శ్రీనివాస్



**నడిగూడెం, జనవరి 6, ప్రజా జ్యోతి:** మండల కేంద్రానికి చెందిన చీమ దుర్గయ్య తండ్రి మైసయ్య డిసెంబర్ 26 తారీఖున ప్రమాదవశాత్తు బైక్ పై నుండి కిందపడి చేయి కి గాయం కావడంతో విషయం తెలుసుకున్న మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు వల్లెపు శ్రీనివాస్ వారి కుటుంబానికి 25 కేజీల బియ్యం తోపాటు నెలకు సరిపడా సరుకులను సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో చీమ యాకూబ్, గంటే పంగు వీరబాబు, రమేష్ , పల్లపు నాగేశ్వరరావు,గుంజ పెద్ద వెంకన్న, గుంజ తిరుమలేష్ , దేవరంగుల ఎల్లయ్య, గుంజ మురళి, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ఫ్యాన్స్ ఆధ్వర్యంలో నూతన సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ



**కోదాడ టౌన్, జనవరి 6 ( ప్రజా జ్యోతి):** కోదాడ జూనియర్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర అసోసియేషన్ నుండి వచ్చిన నూతన సంవత్సర క్యాలెండర్ ను సోమవారం పట్టణంలోని స్థానిక రంగా థియేటర్ లో కోదాడ డివిజన్ ఎన్టీఆర్ ఫ్యాన్స్ అధ్యక్షులు ఏపూరి సత్యరాజు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఎన్టీఆర్ ఫ్యాన్స్ సినిమాలకే పరిమితం కాకుండా సామాజిక సేవా కార్యక్రమంలో ఎల్లవేళలా ముందుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ మండల అధ్యక్షులు బండ్ల దాసు, మునగాల అధ్యక్షులు నవీన్, కోదాడ ఉపాధ్యక్షులు జవ్వాజీ ప్రవీణ్ చౌదరి, సోమపొంగు గోపి, సాయి కిరణ్, శ్రీకాంత్ నరేష్ సట్టు సాయి వంశీ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## రికవరీ ఎప్పుడు?



**నడిగూడెం, జనవరి 6, ప్రజా జ్యోతి:** నడిగూడెం మండలం, తెల్లబెల్లి సహకార సంఘంలో ,కంచే చేను మేసిన విధంగా సిబ్బందే ,43 మంది రైతుల పేరున రుణాలు తీసుకొని స్వాహా చేయగా, రైతుల ఫిర్యాదు మే రకు అధికారులు విచారణ చేయగా 48 లక్షలు, స్వాహ జేసినట్టు నిర్ధా రణ అయ్యి, నేటికీ సంవత్సరాలు గడుస్తున్న, విచారణ చేపట్టిన అధికా రులు పేక్షక పాత్ర వహిస్తున్నర నే, విమర్శలు సర్వత్రా రైతుల నుండి వినవస్తుంది. కొంతమందిని దోషులుగా తేల్చినెలలు గడుస్తున్న నేటికీ రికవరీ కాకపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. రికవరీ కాక కొత్త అప్పులు పుట్టక రైతులు అనేక అవస్థలు పడుతూ వడ్డీ వ్యాపారులను ఆశ్రయిస్తూ తమ అవసరాలు తీర్చుకుంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సహకార సంఘం రైతులు, వట్టి కొండ భారతమ్మ వెంకట నరసింహనాయుడు వెంకట్ భారతమ్మ వెంకట నరసింహనాయుడు అధికారులను కోరారు. లేనిపక్షంలో అఖిలపక్ష రైతు సంఘాలను సమీకరించి ధర్నా కార్యక్రమం చేపట్టనున్నట్లు ఆయన హెచ్చరించారు.

# ఐఏఎల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

- * ఐఏఎల్ న్యాయవాదుల సంక్షేమానికి కృషి చేయాలి
- * నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలి
- * కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్



**కోదాడ టౌన్, జనవరి 6 (ప్రజాజ్యోతి):** నూతన సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని కోదాడ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. సోమవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో జూనియర్ సివిల్ జడ్జి భవ్య బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కే మూర్తి, ఐఏఎల్ తెలంగాణ జాయింట్ సెక్రటరీ గట్ల నరసింహారావు తో కలిసి ఇండియన్ అసోసియేషన్ ఆఫ్ లాయర్స్ ఐఏఎస్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2025 సంవత్సరంలో ప్రజలందరికీ మంచి జరగాలని అదేవిధంగా ఐఏఎల్ న్యాయవాదుల సంక్షేమానికి కృషియాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఏఎల్ కోదాడ అధ్యక్షులు అబ్దుల్ రహీం,రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గట్ల నరసింహారావు, వైస్ ప్రెసిడెంట్ కోడారు వెంకటేశ్వరరావు, సెక్రటరీ వెంకటాచలం ఆవుల మల్లికార్జున్ మల్లికార్జున్ బెల్లంకొండ గోవర్ధన్ దొడ్డ శ్రీధర్ సీనియర్ న్యాయవాదులు ఎలక సుధాకర్ రెడ్డి, పాలేటి నాగేశ్వరరావు, సిలివేరు వెంకటేశ్వర్లు, ఈదుల కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

## పేదలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలి

- * చట్టాలపై అవగాహన అవసరం
- * న్యాయ సేవాధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలు.
- * మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, సీనియర్ సివిల్ జడ్జి సురేష్




**కోదాడ టౌన్, జనవరి 6 ( ప్రజాజ్యోతి):** మెప్మా విభాగంలో పనిచేస్తున్న మహిళలు పట్టణంలో అట్టడుగునా ఉండే పేద ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేయాలని మండలా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సీనియర్ సివిల్ జడ్జి సురేష్ అన్నారు. సోమవారం కోదాడ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో మెప్మా సిబ్బందితో ఏర్పాటుచేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో వారు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పేదరికం, నిరక్షరాస్యత నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి అన్నారు. ముఖ్యంగా మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని సూచించారు. బాల్యవివాహాలు, పిల్లల్ని పనిలో పెట్టుకోవడం, వరకట్న వేధింపులు, గృహహింస వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. పేదలకు న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఉచిత న్యాయ సేవలు అందించనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో కోదాడ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్ ఆర్ కె మూర్తి, కమిషనర్ రమాదేవి న్యాయవాదులు గట్ల నరసింహారావు, అక్కిరాజు యశ్వంత్,అబ్దుల్ రహీం, ఉయ్యాల నరసయ్య, చలం, బండారు రమేష్ బాబు, మంద వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకై బుల్లర్స్ ఏర్పాటు



**తుర్కపల్లి మండలం,జనవరి 6 (ప్రజా జ్యోతి )** తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామంలో ఉన్నటువంటి కెనాల్ వద్ద రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ప్రమాదాల నివారణకై బుల్లర్స్ ను ఏర్పాటు చేసినట్లు ఎస్సై తక్యుద్దీన్ తెలిపారు. ఈ బుల్లర్స్ రాత్రి వేళలో రేడియం స్టిక్కర్స్ ఉండడం వల్ల వాహనదారులకు కనిపించడం జరుగుతుందని అన్నారు. వీటి ఏర్పాటు వల్ల వాహనాలు వేగాన్ని నియంత్రించుటతోపాటు వాహన ప్రమాదాల నివారణకు ఉపయోగపడతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి ట్రాఫిక్ ఆర్ఎస్ఐ రాజు, రోడ్డు సేఫ్టీ అథారిటీ సభ్యుడు సమ్మయ్య, ట్రాఫిక్ పోలీసులు నరేష్ కుమార్, అనిల్ కుమార్, సైదులు, అబ్దుల్ కలాం ,పోలీసులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ తోనే రైతు సంక్షేమం సాధ్యం

* రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**హాలియా,జనవరి6(ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా క్రింద ప్రతి ఎకరానికి ఎలాంటి షరతులు లేకుండా రూ. 12000 రూపాయలు అదేవిధంగా భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ద్వారా నెలకు 1000 చొప్పున ఏడాదికి రూ.120000 రూపాయలు ఇచ్చేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రకటించిన సందర్భంగా సోమవారం హాలియా పట్టణం ప్రధాన కూడలిలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్ హాజరై చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీతోనే రైతు సంక్షేమం సాధ్యమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని ఆరోహరైనా ప్రతి ఒక్కరికి ప్రభుత్వ ఫలాలు అందే విధంగా పనిచేస్తుందని రైతులకు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా నిలిచిందన్నారు.బీఆర్ఎస్ పదేళ్ళ పరిపాలనలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని గుర్తు చేశారు.ప్రజా ప్రభుత్వంలో అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు వస్తుందని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,కాకునూరి నారాయణ గౌడ్,రాజా రమేష్ యాదవ్,పట్టణ పార్టీ అధ్యక్షుడు వేంపటి శ్రీనివాస్, కౌన్సిలర్ ప్రసాద్ నాయక్,మైనార్టీ సెల్ అధ్యక్షుడు మజహర్ మొహినుద్దీన్, మాజీ సర్పంచ్ జూపల్లి శ్రీనివాస్,యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు భానుచందర్ రెడ్డి,కోట నాగిరెడ్డి,నకిరేకంటి సైదులు మాదిగ,చేరుపల్లి ముత్యాలు గార్లపాటి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## డి జే ఎఫ్ కరీంనగర్ మహాసభను విజయవంతం చేయాలి

**రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రెడ్డి**

**తుంగతుర్తి ప్రతినిధి జనవరి 7** నిజం చెపుతాం ప్రజా సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న డి జే ఎఫ్ మహాసభలను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు రాజిరెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దాయం ఝాన్సీ రెడ్డి అన్నారు.డెమొక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం జర్నలిస్టుల హక్కుల కోసం ఈనెల 10 న కరీంనగర్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన మహాసభ వాల్ పోస్టర్ ను ఆమె చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డి జే ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఓరుగంటి శ్రీనివాస్ జిల్లా అధ్యక్షులు కొండగడుపుల ఎల్లయ్య మండల అధ్యక్షుడు గుండగాని రాము, కోశాధికారి ఇరుగు సైదులు, సింగిల్ విండో డైరెక్టర్ పులుగుజ్జ యాకయ్య, మాజీ ఉపసర్పంచ్ భాష బోయిన వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
మంగళవారం,7 జనవరి 2025

# మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్‌కు ఘన సన్మానం



**కోదాడ టౌన్, జనవరి06 (ప్రజా జ్యోతి):** కోదాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గా నియామకమైన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ బషీర్ ను కోదాడ పండ్ల వ్యాపారస్తుల సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బషీర్ మాట్లాడుతూ తాను కాంగ్రెస్ పార్టీకి గత ఎన్నో ఏళ్లుగా సేవకుడిగా పనిచేస్తున్నానని తనపై నమ్మకంతో పదవి ఇచ్చినా మంత్రి ఉత్తమ్,ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలకు కృతజ్ఞతలు తెలిపారు. అన్ని వర్గాల ప్రజలకు ముఖ్యంగా పేదలకు తన శక్తి వంచన లేకుండా సేవ చేసేందుకు కృషి చేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా బషీర్ ను పలువురు అభినందిస్తూ శాలువాలు, పూల బొకేలు అందజేసి స్వీట్లు పంపిణీ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పండ్ల వ్యాపారస్తుల సంఘం అధ్యక్షులు మాజీ కౌన్సిలర్ షమీ, యూనియన్ సభ్యులు బాబా, ఇస్మాయిల్, సుభాని, సలీం, రవి, సలీమా, జానీ మియా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చిత్తలూరి యాదగిరి జన్మదిన వేడుకలు



**నాగారం జనవరి 06 ప్రజా జ్యోతి.** నాగారం మండల బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు నాగారం మండలం వర్ధమానుకోట టాక్టర్ యూనియన్ అధ్యక్షులు అధ్యక్షుడు గ్రామానికి చెందిన చిత్తలూరి యాదగిరి 55వ పుట్టినరోజు వేడుకలు శ్రీ దుర్గా మాత ట్రాక్టర్ యూనియన్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి, యూనియన్ సభ్యులు శాలువ తో సత్కరించారు. అనంతరం అన్నదాన కార్యక్రమం చేపట్టారు. యూనియన్ సభ్యులు సుంకరి రాములు, ఈదుల అరుణ్ కుమార్, మద్దెల నరేష్, మామిడి శోభన్ బాబు, ఎరుకలి ఉప్పలయ్య, మామిడి వీరన్న, ఆకుల శోభన్ బాబు, దాసరి సోమన్న, మేడోజి నవీన్ ఎల్లయ్య, యూనియన్ సభ్యులు తదితరులు ఉన్నారు.

## భువనగిరి మున్నూరు కాపు సంఘం భువనగిరి పట్టణ ఉపాధ్యక్షులుగా ఉదయగిరి విజయ్ కుమార్.ఎన్నిక

**భువనగిరి,జనవరి 6(ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణ మున్నూరు కాపు,సంఘం పట్టణ ఉపాధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నికైన ఉదయగిరి విజయ్ కుమార్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం తో నన్ను ఉపాధ్యక్షులు గా ఎన్నుకోవడంసంతోషం గా ఉందని నావంతు పూర్తిగా మున్నూరు కాపు సంఘం,బలోపేతానికి కృషి చేస్తానని,సంఘం సభ్యులకు పట్టణ కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే కాపులందరిని ఏకం చేసి రాష్ట్రం లో కాపు కార్పొరేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానని దీనికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.



# బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

**సోమవారం పోలీస్ గ్రీవెన్స్ డే లో పలు ఫిర్యాదులను పరిశీలించిన. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్**

**నల్గొండ జనవరి 6 (ప్రజా జ్యోతి)** పోలీస్ శాఖను ప్రజలకు మరింత చేరువగా తీసుకెళ్ళే విధంగా పనిచేయాలి.ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో బాగంగా ఈ రోజు జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 35 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలని ఆదేశించారు.. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు.బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని,పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి చట్ట పరంగా బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా,నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా



చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కటినంగా వ్యవహరించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# చెస్ లో ప్రపంచ రికార్డు సాధించిన సూపర్ కిడ్ బృందాశ్రీ



**- 1.49 నిమిషాల్లో 50 బోర్డుల్లో చెక్ పెట్టి రికార్డ్ స్థాపన**
**- పలువురి అభినందన**

**మిర్యాలగూడ, జనవరి 07,( ప్రజాజ్యోతి ):** అంతర్జాతీయ క్రీడాకారిణి మాశెట్టి దివ్య శ్రీ శిక్షణలో.. మిర్యాలగూడ పట్టణానికి చెందిన ప్రస్తుతం న్యూజిలాండ్ లో నివాసముంటున్న ఎన్ఆర్ఐ అయితా పృధ్విరాజ్, కావ్యా దంపతుల కుమార్తె ఏడు సంవత్సరాల చిన్నారి బృందాశ్రీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించింది. పట్టణంలోని స్థానిక ఐఎంఏ భవనంలో డైమండ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో నిర్వహించిన చదరంగ పోటీలలో బృందాశ్రీ ఈ ఘనత సాధించింది.బృందా శ్రీ కొంతకాలంగా డైమండ్ చెస్ అకాడమీ లో అంతర్జాతీయ క్రీడాకారిణి, కోచ్ దివ్యశ్రీ వద్ద ఆన్ లైన్లో శిక్షణ తీసుకుంటుంది. కాగా ఇటీవల పట్టణానికి చేరుకున్న బృందాశ్రీ సోమవారం నాటి పోటీలలో 50 బోర్డులలో 50 పజిల్స్ లో 1నిమిషం 49 సెకండ్ లలో చెక్ పెట్టి గిన్నిస్ రికార్డ్ సాధించింది. గతంలో ప్రపంచవ్యాప్తంగా రెండు నిమిషాలలో ఈ ఘనత సాధించిన గిన్నిస్ రికార్డు ఉండగా, బృంద శ్రీ దానిని బ్రేక్ చేస్తూ సరికొత్త రికార్డు నెలకొల్పింది. చిన్నారి సాధించిన ఈ ఘనతను రికార్డ్ చేసి, గిన్నిస్ బుక్ నిర్వాహకులకు పంపించడం జరిగిందని, త్వరలోనే వారి నుండి ఆమోద పత్రం వస్తుందని కోచ్ దివ్యశ్రీ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో చెస్ క్రీడాకారులను తయారు చేసే లక్ష్యంతో చెస్ అకాడమీ నెలకొల్పిన తనకు బృంద శ్రీ రూపంలో సూపర్ కిడ్, మాస్టర్ మైండ్ దొరికడం అదృష్టమని, అకాడమీ నెలకొల్పిన అనతి కాలంలోనే బృంద శ్రీ గిన్నిస్ వరల్డ్ రికార్డ్ సాధించటం హర్షనీయమని కోచ్ దివ్యశ్రీ అన్నారు.చిన్నారిని లయన్స్ క్లబ్ నిర్వాహకులు మాశెట్టి శ్రీనివాస్, గీతా లతోపాటు పలువురు పుర ప్రముఖులు అభినందించారు.

# పబ్లిక్ క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**కోదాడ టౌన్, జనవరి 6 ( ప్రజా జ్యోతి):** కోదాడ పబ్లిక్ క్లబ్ కు ఇటీవల ఏకగ్రీవంగా నూతన కార్యవర్గం ఎన్నికయింది. కాగా ఈరోజు సోమవారం ఎన్నికల అధికారి ఎస్ ఆర్ కె మూర్తి అధ్యక్షులు గాయం పట్టాభి రెడ్డి, కార్యదర్శి బొల్లు రాంబాబు కార్యవర్గం సభ్యుల చేత ప్రమాణ స్వీకారం చేయించారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ కోదాడ పబ్లిక్ క్లబ్ సమస్యలను పరిష్కరించి అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని తెలిపారు. ప్రమాణ స్వీకారం అనంతరం నూతన కార్యవర్గాన్ని పలువురు శాలువా, పూల బొకేలు అందజేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు వేనపల్లి సత్యనారాయణ, చింతలపాటి శేఖర్, ఓరుగంటి రవి, గుండపునేని వేణుగోపాలరావు, గుడిబండ్ల రాజన్ కారుమంచి సత్యనారాయణ పాశం నాగిరెడ్డి పసుపులేటి సత్యనారాయణ నర్ర వంశీకృష్ణ క్లబ్ సీనియర్ సభ్యులు భరత్ రెడ్డి సీతారామయ్య ఎయిర్ ఫోర్స్ వెంకటరెడ్డి, విద్యాసాగర్, హరిబాబు, రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఇచ్చిన హామీని విస్మరించిన కాంగ్రెస్

*** ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాటని మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పతనం తప్పదు**

***బి ఆర్ ఎస్ పట్టణ నాయకులు**

**భువనగిరి,జనవరి 6(ప్రజాజ్యోతి)** ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ప్రతీ,రైతుకు రైతు భరోసా సాయం కింద ఎకరాకు రూ.15,000 ఇస్తామని హామీ ఇచ్చి,నేడు అధికారంలోకి వచ్చాక,ఇప్పటివరకు 2 పంటలకు రైతులకు సహాయం అందించక పోగా ఇప్పుడు ఎకరాకు రూ.12,000 మాత్రమే ఇస్తామంటూ మాట మార్చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి,వ్యతిరేకంగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,కేటీఆర్ పిలుపుమేరకు భువనగిరి నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి ఆదేశానుసారం రైతులకు మద్దతుగా సోమవారం భువనగిరి పట్టణం లో బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యం లో ధర్నా రాస్తారోకో నిర్వహించడం జరిగింది.ఈ సందర్బంగా పట్టణ అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్ మాట్లాడుతూ,ప్రతి రైతుకు ఎకరాకు,15 వేల రూపాయలు మరియు కౌలు రైతులకు మరియు,రైతు కూలీలకు పెట్టుబడి సాయం చేయాలని లేనియడల రైతుల పక్షాన పోరాటం చేస్తామని,అన్నారు అదే విధంగా,మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో భువనగిరి పట్టణ మండల రైతులు,బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# వైభవంగా మహాపడి పూజ..





**చిట్యాల జనవరి 06 ప్రజాజ్యోతి** గురుస్వామి జ్యోతిశాస్త్ర కుంభాభిషేక నిపుణులు శ్రీమన్ శ్రీ సి వెంకటేశ్వర శర్మ నేతృత్వంలో వేద మంత్రాల మధ్య ఘనంగా అయ్యప్పకు పడిపూజ నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన స్వగృహం నందు వైభవోపేతంగా స్వామి అయ్యప్ప మహా పడి పూజోత్సవం జరిగింది. నియోజకవర్గ వ్యాప్తంగా తరలివచ్చిన అయ్యప్ప, మాలాదారులు , భక్తులు, నేతలు కార్యకర్తలునకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం స్వగృహంలో శ్రీ శ్రీ అయ్యప్ప స్వామి 03వ మహాపడి పూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు..పూజలో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి , తెలంగాణ రాష్ట్ర శాసనమండలి డిప్యూటీ మాజీ చెర్మన్ నేతి విద్యాసాగర్, సినీ నటుడు ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఎక్కడో ఉండరని, మాలాధారణ చేసిన ప్రతి వ్యక్తిలోనూ ఉంటారని అన్నారు.అయ్యప్ప దీక్ష చాలా గొప్పదని, కులమత, ప్రాంత, వర్ణ, వర్గాలకు అతీతంగా ప్రతిఒక్కరూ మాలధరిస్తారని, అయ్యప్ప వారిలోనే కొలువై ఉంటారని అన్నారు. ప్రతీ ఒక్కరు వారి వారి ఆచారాలకు తగిన విధంగా దైవ చింతన ను కలిగి ఉండాలని, అలా చేయడం వల్ల మనసు అదుపు లో ఉంటుందని తెలిపారు.. మనసు లో అదుపు లో ఉంటే చెడు వైపు మన దృష్టి వెల్లదని తెలిపారు. నియెజకవర్గ ప్రజలు ప్రతీ ఒక్కరు అష్ట ఐశ్వర్యాలు , ఆయురారోగ్యాలు ప్రసాదించాలని అయ్యప్ప స్వామి ని వేడుకుంటున్నాని తెలిపారు. నకిరేకల్ లోని ఎమ్మెల్యే వేముల వీరేశం నూతన స్వగృహం నందు అంగరంగ వైభవంగా జరిగిన అయ్యప్ప స్వామి మహాపడి పూజోత్సవం లో కుటుంబ సభ్యులతో కలిసి పడి పూజ ను నిర్వహించారు. నియోజకవర్గ నలుమూల నుండి వందలాది తరలి వచ్చిన స్వాములుస్వామి శరణం..అయ్యప్ప శరణం.. అంటూ ఆలపించిన కీర్తనలతో పన్నాలగూడెం పరిసరాలు భక్తి పారవశ్యం లో మునిగిపోయాయి. ఎమ్మెల్యే కుమారుడి తో కలిసి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారికి పంచామృతాభిషేకం, పుష్పాభిషేకం, చక్రస్నానం, జలాభిషేకంతో సుమారు 5 గంటలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామికి ప్రత్యేక పూలతో పుష్పాభిషేకం నిర్వహించి హారతి ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులు స్వాములు అల్పాహార ప్రసాదాలను వడ్డించారు. ఘనంగా నిర్వహించిన మహాపడిపూజలో స్వామి శరణుఘోషతో పన్నాలగూడెం మార్మోగింది. పడి సన్నిధానాలు, గురుస్వాములు, రుత్విజుల వేద మంత్రోచ్ఛరణలు, శరణుఘోషతో అత్యంత వైభవంగా మహాపడిపూజ సాగింది కార్యక్రమం లో పెద్ద ఎత్తున పట్టణ ప్రజలు, కార్యకర్తలు వివిధ హోదాలో ఉన్న నాయకులు , కార్యకర్తలు , అభిమానులు ,శ్రేయోభిలాషులు , బంధుమిత్రులు పాల్గొన్నారు.

# ఉచిత కుట్టు మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలి

*** జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి**

**నల్గొండ, జనవరి 6 (ప్రజా జ్యోతి)** తెలంగాణ క్రిస్టియన్ మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ హైదరాబాద్ వారి ఇందిరమ్మ మహిళా శక్తి పథకం ద్వారా ఉచిత కుట్టు మిషన్ లు అందిస్తున్నారని,కావున ఈనెల 20 లోపు క్రిస్టియన్ మైనారిటీ మహిళలు tgobmms.cgg.gov.in ద్వారా దరఖాస్తు చేసుకోవాలని జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి విజయేందర్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. నిరుద్యోగ నిరుపేద మహిళలు, విడాకులు తీసుకున్న మహిళలు, వితంతువులు, అనాద, ఒంటరి మహిళలలకు ప్రాధాన్యత ఇవ్వబడునని పేర్కొన్నారు.

**ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ ...**

పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న నల్గొండ జిల్లాలోని మైనారిటీస్ అభ్యర్థులకు ఉచిత బేసిక్ ఫౌండేషన్ శిక్షణ ఇవ్వనున్నట్లు జిల్లా మైనార్టీ శాఖ అధికారి విజయేందర్ రెడ్డి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ పోటీ పరిక్షలు గ్రూప్ 1 ప్రిలిమ్స్, గ్రూప్ 2, గ్రూప్ 3, గ్రూప్ 4 పరిక్షల కోసం, కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలెక్షన్ కమిషన్ పోటీ పరిక్షలు, రైల్వే రిక్రూట్ మెంట్ బోర్డు పోటీ పరీక్షలు, బ్యాంకింగ్ మొదలగు పోటీ పరీక్షల కొరకు సన్నద్ధమవుతున్న అభ్యర్థులు ఈనెల 20వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన మైనారిటీస్ అభ్యర్థులు(ముస్లిం,క్రైస్తవులు,సిక్కులు బౌద్దులు,జైనులు, పార్సికులు) తమ దరఖాస్తులను జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి, నల్లగొండ కార్యాలయములో సూచించిన తేదీ లోపు అందజేయాలని తెలిపారు. దరఖాస్తుతో పాటు ఆధార్ కార్డ్, ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల దృవీకరణ పత్రం, డిగ్రీ మార్క్స్ మెమో, పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు(2) కూడా అందివ్వాలని తెలిపారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ



**నాంపల్లి, జనవరి,06(ప్రజా జ్యోతి):** మండలంలోని తుంగపాడ్ కు చెందిన పాలకురల నరేష్, నారాయణ, నేతల వెంకటయ్య లకు సీఎం సహాయ నిధి కింద మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు సోమవారం నాంపల్లి మండల సీపీఐ సహాయ కార్యదర్శి నేతాల్ల రాజు చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనమనేని సాంబశివరావు సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు మంజూరైనట్లు తెలిపారు. సీఎం సహాయనిది పేదలకు వరమన్నారు. వారి వెంట పలకల వెంకటేశ్వర్లు నేతాల్ల నాగేష్ ,నేతల నరసింహ, కొండల భాషా, మస్తాన్ నవీన్, మల్లేష్ వెంకటయ్య, తదితరులు ఉన్నారు.

# మహిళా సాధికారిత కాంగ్రెస్ తోనే సాధ్యం

*** ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**

*** ఇందిరా మహిళా శక్తి పథకం లో ఏర్పాటుచేసిన దుర్గాదేవి క్యాంటీన్ ప్రారంభించిన ఎమ్మెల్యే**

**మిర్యాలగూడ, జనవరి 06,( ప్రజాజ్యోతి ):** మహిళల సంక్షేమం, సాధికారత కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ) అన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఎన్ఎస్పి క్యాంప్ గ్రౌండ్ సమీపంలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా మెప్మా సంస్థ మంజూరు చేసి ఏర్పాటు చేసిన దుర్గాదేవి క్యాంటీన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం సమృద్ధి సాధిస్తూ, పారిశ్రామిక వేత్తలు గా ఎదిగేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి పథకం తీసుకువచ్చింది అన్నారు. ఈ పథకం ద్వారా అతి తక్కువ వడ్డీ పై రుణాలు అందజేసి మహిళలు అనేక పరిశ్రమలు నెలకొల్పేలా కృషి చేస్తుందన్నారు. సొంత వ్యాపారాలతో మహిళలు ఆర్థిక స్వాతంత్రం పొందేందుకు ఈ పథకం ఎంతగానో తోడ్పడుతుం దన్నారు. మహిళా స్వయం సహాయక సంఘాలకు గ్రూపులుగా, వ్యక్తిగతంగా ప్రత్యేక రుణాలు అందజేస్తూ మహిళలకు ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలుస్తుంది అన్నారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను అందుకొని మహిళలు స్వయం సమృద్ధి సాధించాలని కోరారు. నాణ్యమైన స్వచ్ఛమైన ఆహార పదార్థాలను అందిస్తూ వినియోగదారుల ఆదరాభిమానాలతో దుర్గాదేవి క్యాంటీన్ అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, మెప్మా అధికారి బక్కయ్య, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు ధీరావత్ స్కైలాబ్ నాయక్, డిసిసి కార్యదర్శి చిలుకూరి బాలకృష్ణ, కౌన్సిలర్ పందిరి అనిత, కృష్ణ, కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.






# తిమ్మాపురం యూనియన్ మినీ బ్యాంకులో సొమ్ము గోల్మాల్...

**మహిళా సంఘాల సొమ్మును సొంతనీకు వాడుకున్న బ్యాంక్ సిబ్బంది.**

**దేవరకొండ,జనవరి 06, (ప్రజా జ్యోతి )** మహిళా సంఘాలు చెల్లించినడబ్బులను బ్యాంక్ లో జమ చేయకుండా వారి సొంతానికి వాడుకొని గోల్మాల్ చేసిన మిని బ్యాంక్ నిర్వాహకులు కుంభం మహేష్ తిమ్మాపురం వ్యక్తి నుంచి డబ్బు రికవరీ చేయాలని డిమాండ్ చేస్తూ మహిళలు దేవరకొండ యూనియన్ బ్యాంకు ఎదుట సోమవారం ధర్నాకు దిగారు. పూర్తి వివరాలలోకి వెళితే నేరేడుగొమ్ము మండలం తిమ్మాపురం గ్రామానికి చెందిన యూనియన్ మినీ బ్యాంకు(కస్టమర్ పాయింట్) నిర్వాహకులు కుంభం మహేష్ మహిళా సంఘాలు మరియు కొంత మంది రైతులు చెల్లించిన డబ్బును బ్యాంక్ లో కట్టకుండా తన సొంత కి వాడుకొని మోసం చేశారని గ్రామ మహిళా సంఘాల సభ్యులు సోమవారం యూనియన్ బ్యాంకు ఎదుట ధర్నా నిర్వహించారు.మహిళా సంఘాల సొమ్ము మరియు రైతుల సొమ్ము సుమారు 6 లక్షల పైచిలుకు రూపాయలతో మోసం చేశారని పేర్కొన్నారు.దీనికి సంబంధించి యూనియన్ బ్యాంక్ మేనేజర్ అరుణ్ కుమార్ ను వివరణ అడగగా మహిళా సంఘాల డబ్బులను జమ చేయకుండా కాజేసిన విషయం వాస్తవమేమని,మహేష్ కుంభం కస్టమర్ సర్వీస్ పాయింట్ను తొలగిస్తున్నట్టు అదేవిధంగా మహిళా సంఘాల నుంచి జమ చేయకుండా తీసుకున్న డబ్బును వడ్డీతో సహా రికవరీ చేస్తామన్నట్టుగా వారు తెలిపారు.

# రైతులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

*పోచంపల్లిలో బిఆరెస్ శ్రేణులు నిరసన

* రైతు భరోసాపై మాట తప్పిన కాంగ్రెస్

*ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

*బిఆరెస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జనవరి 06(ప్రజా జ్యోతి)** రైతు భరోసాపై మాట తప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని బిఆరెస్ మండల అధ్యక్షులు పాటి సుధాకర్ రెడ్డి అన్నారు. సోమవారం రోజున బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి పిలుపు మేరకు భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తాలో బిఆర్ఎస్ శ్రేణులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డుపై బైఠాయించి కాంగ్రెస్ ప్రభుత్వంకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాయకులు మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్, మ్యానిఫెస్టో సాక్షిగా కాంగ్రెస్ పార్టీ రైతులకిచ్చిన హామీని తుంగలో తొకిందన్నారు. ప్రతి ఎకరాకు సీజన్‌కు రూ.7,500 చొప్పున ఏడాదికి రూ.15 వేలు ఇస్తామంటూ ఎన్నికల సమయంలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ ఇప్పుడు మాటతప్పారని,ఎకరానికి రూ.15 వేలు కాదు రూ.12 వేలు మాత్రమే ఇస్తామని సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించడం దౌర్భాగ్యం అన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అధికారాన్ని దక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఇబ్బడి ముబ్బడిగా అమలుకాని హామీలిచ్చిందన్నారు. కాంగ్రెస్



పార్టీ ఇచ్చిన హామీలను నెరవేర్చే అంతవరకు ప్రజల పక్షాన బిఆర్ఎస్ పార్టీ ఉద్యమిస్తూనే ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్ బత్క లింగస్వామి నాయకులు రావుల శేఖర్ రెడ్డి ముత్యాల మహిపాల్ రెడ్డి చిలువేరు బాలనరసింహ బత్తుల శ్రీశైలం గౌడ్ నోముల మాధవరెడ్డి సామల మల్లారెడ్డి దేవరాయ కుమార్ గునిగంటి మల్లేష్ గోడళ్ళ ప్రభాకర్ మునుకుంట్ల భానుచంద్రం కర్నాటి అంజమ్మ సీత శ్రవణ్ చింతకింది కిరణ్ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## వెలిమినేడులో అయ్యప్ప స్వాముల ఇరుముడి



**చిట్యాల జనవరి 6 ప్రజా జ్యోతి** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అయ్యప్ప స్వాములు 41 రోజుల పూజలను ముగించుకొని ఇరుముడి ధరించి సోమవారం శబరిమలకు బయలుదేరి వెళ్లారు. శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు సురుకంటి సత్తిరెడ్డి, కార్యదర్శి చిరగొని శ్రీశైలం, జిల్లా నాయకులు అంతటి పారిజాత నరసింహ, పబ్బుగిరి ప్రసాద్, దేశబోయిన మల్లేష్, అంతటి రాజు, గోలి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పెయింటింగ్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక



**సూర్యాపేట రూరల్,జనవరి 06(ప్రజాజ్యోతి):** మున్సిపల్ పరిధి లోని పిల్లలమర్రి గ్రామంలో పెయింటింగ్ యూనియన్ నూతన కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అధ్యక్షులు చెరుకుపల్లి వెంకన్న,ఉపాధ్యక్షులు చింతకింది గుర్రం శ్రీనివాస్, కోశాధికారి సయ్యద్ శాలిబాబాలతో పాటు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంఘం అబివృద్ధికి కృషి చేస్తామన్నారు.మాజీ అధ్యక్షులు గంపల శంకర్ నూతన కమిటీని సన్మానించి బాధ్యతలు అప్పగించారు.ఈ కార్యక్రమంలో సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## చౌడంపల్లి చెరువు నింపాలని కలెక్టర్



**నార్కట్ పల్లి జనవరి 6( ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని బ్రాహ్మణ వెల్లంల ఉదయ సముద్రం రిజర్వాయర్ నుంచి చౌడంపల్లి చెరువు నింపాలని సోమవారం ఆ గ్రామస్తులు కలెక్టర్ త్రిపాటికి వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా ప్రాజెక్టు ఈ ఈ శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఉపసర్పంచ్ దామర ఉదయ్ కుమార్, భగవంతు రెడ్డి, నర్సిరెడ్డి, వెంకట్ రెడ్డి చంద్రయ్య రామలింగయ్య, లింగయ్య, గోపాల్ పాల్గొన్నారు.



## రంగవల్లులు మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీస్తాయి

* ఎమ్మెల్యే సతీమణి బత్తుల మాధవి

**మిర్యాలగూడ, జనవరి 07,( ప్రజాజ్యోతి ):** రంగవల్లులు మహిళల్లోని సృజనాత్మకతను వెలికి తీస్తాయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మిరెడ్డి సతీమణి మాధవి అన్నారు. సోమవారం పట్టణంలోని 22వ వార్డు హనుమాన్ పేట కాలనీలో వార్డ్ ఇంచార్జ్ పైడిమర్రి గోవర్ధనచారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గుల పోటీలలో పాల్గొని గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ తెలుగువారి సాంప్రదాయమైన అతి పెద్ద పండుగ సంక్రాంతి పర్వదినం సందర్భంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. రకరకాల రంగవల్లులతో పెద్ద ఎత్తున పోటీలలో పాల్గొని అలరించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పొదిల శ్రీనివాస్, కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి ల దంపతులు, కాంగ్రెస్ నాయకులు,బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీల సమ్మెకు సిఐటియు మద్దతు

**మిర్యాలగూడ, జనవరి 07,( ప్రజాజ్యోతి ):** సివిల్ సప్లై హమాలీల సమస్యలను పరిష్కరించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు తిరుపతి రామ్మూర్తి డిమాండ్ చేశారు. సివిల్ సప్లై ఎఫ్సీఐ గోదాం వద్ద హమాలీలు చేస్తున్న సమ్మెకు సిఐటియు మద్దతు తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ హమాలీల కూలీరెట్లు పెరుగుదలకు కమిషనర్ అంగీకరించి సంవత్సరం అవుతున్న ఇంతవరకు జీవో ఇవ్వలేదని విమర్శించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా పెరిగిన కూలి రేట్ల జీవో ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు ప్రమాద బీమా 10 లక్షల రూపాయలు కల్పించాలన్నారు. వారం రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. తక్షణమే పెరిగిన రేట్ల జీవోను విడుదల చేసి హమాలి కార్మికులకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు దైద దేవయ్య, రామారావు, సివిల్ సప్లై హమాలీ వర్కర్స్ అధ్యక్షులు బాణాల అంజన్ రావు, బాలకృష్ణ, కొల వెంకటేశ్వర్లు, పొదిల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ చెన్నకేశవ ఆలయానికి వెండి యజ్ఞోపవేతం అందజేసిన తాసిల్దార్ లాల్ బహదూర్



**రామన్నపేట జనవరి 6 ప్రజా జ్యోతి** రామన్నపేట మండల కేంద్రంలో స్వయంభు శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయానికి తాసిల్దార్ లాల్ బహదూర్వెం వెండి యజ్ఞోపవేతాన్ని పూజారి గోవర్ధన చార్యులు ఆలయ చైర్మన్ లవణం ఉపేందర్ లకు అందజేసినారు అనంతరం స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ భక్తి భావంతో సన్మార్గంలో నడవాలని దేవాలయ దైవదర్శనాల ద్వారా మానసిక ఉల్లాసాన్ని పొందాలని ప్రతి ఒక్కరూ స్వామివారి కృపా కటాక్షములతో ఆయురారోగ్యాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ సందర్భంగా అన్నారు, ఈ కార్యక్రమంలో గోదాసు సుగ్రీవులు, కమిటీ సభ్యులు కొంపెల్లి సుదశ్, గంజి నరేష్, శీల నాగభూషణం, సిద్ధం లింగయ్య, కరుణాకర్, రాజశేఖర్, యాట విష్ణు, కనుగంటి మునేశ్వర్, బైరగొని రమేష్, పెండెం భాస్కర్, లవణం శ్రీధర్, కవిత, లెంకల ఉమారాణి, బిల్వప్రియ ,లవణం రాధిక, భక్తులు స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## జిట్టా బాలకృష్ణ రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణ కరపత్రం విడుదల చేసిన అభిమానులు

**భువనగిరి,జనవరి 6(ప్రజాజ్యోతి)** భువనగిరి పట్టణంలోని ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్ లో ఈ నెల 12 న,భువనగిరి పట్టణంలో తెలంగాణ,మలిదశ ఉద్యమ నాయకులు,భువనగిరి ముద్దుబిడ్డ జిట్టా బాలక్రిష్ణా రెడ్డి కాంస్య విగ్రహ ఆవిష్కరణకు సంబంధించి పోస్టర్ ఆవిష్కరించి,మీడియా సమావేశంలో,మాట్లాడిన జిట్టన్న విగ్రహ నిర్మాణ కమిటీ నాయకులు చీలుగురి సత్తి రెడ్డి,రత్నపురం శ్రీనివాస్,శీలం క్రాంతి రెడ్డి ఈ సందర్భంగా వారు,మాట్లాడుతూ స్వర్గీయ జిట్టా బాలకృష్ణ రెడ్డి,విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పార్టీలకు అతీతంగా భువనగిరి నియోజకవర్గ ప్రజలు పాల్గొని వారికి ఘన నివాళులు అర్పించాలని కోరారు.ఈ కార్యక్రమంలో దాసరి శ్రీనివాస్, దండెబోయిన నవీన్ దర్గాయి గణేష్, నర్సింహ బరిగే శంకర్,అర్జున్ రెడ్డి సతీష్,నీల భాను,రాజు యాదవ్,మందడి రాజు చేగూరి వంశి తదితరులు పాల్గొన్నారు.



## కలెక్టర్ ను కలిసిన ఉపాధి హామీ పథకం ఉద్యోగులు



**నల్గొండ, జనవరి 6 (ప్రజా జ్యోతి)** నల్గొండ జిల్లా ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న పలువురు ఉద్యోగులు సోమవారం డిఆర్డిఓ శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠిని ఆమె ఛాంబర్ లో కలిసి పుష్పగుచ్చాలను అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వీరిలో కంప్యూటర్ ఆపరేటర్, అకౌంట్ అసిస్టెంట్ అధ్యక్షులు దాసరి రాజు, జనరల్ సెక్రెటరీ పి. యాదగిరి, కమిటీ సభ్యులు వర్మ, కృష్ణవేణి, ఖాజా, శ్రీవాణి, ప్రసాద్ తదితరులు ఉన్నారు.


## లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి



**నాగారం జనవరి 06 ప్రజా జ్యోతి.** లక్ష డప్పులు వెయ్యి గొంతుకలు రథయాత్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బొజ్జ సైదులు మాదిగ అన్నారు. సోమవారం నాగారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జనవరి 7వ తేదీన సూర్యాపేట జిల్లా కేంద్రం లోని బాబు జగ్జీవన్ రావు విగ్రహం నుండి ప్రారంభమయ్యే రథయాత్ర కార్యక్రమానికి మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా జరుగుతున్నట్లు ఆయన తెలిపారు. ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాలు లీడర్లు ప్రతి ఒక్కరూ ఒక డప్పు తో కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాకారుల కమిటీ తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జ్ చిప్పలపల్లి మల్లేష్ నాగారం మండల అధ్యక్షులు వంగూరి నరేష్ ఎమ్మార్పీఎస్ మండల నాయకులు వంగాల శేఖర్ కృష్ణ నాగరాజు సముద్ర తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షులుగా అనిల్

**నాగారం జనవరి 06 ప్రజా జ్యోతి** తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం యువజన విభాగం తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులుగా నాగారం మండల పరిధిలోని పస్తాల గ్రామానికి చెందిన మొగలగాని అనిల్ గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు గట్టు రామచంద్రరావు గౌడ్ ఆదేశాల మేరకు తెలంగాణ గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొల్కపూరి శ్రీకాంత్ గౌడ్ నియామక పత్రం అందజేశారు. తెలంగాణ గౌడ సంక్షేమ సంఘం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా సుధాకర్ గౌడ్ ను నియమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎలమకంటి సోమయ్య గౌడ్ పులుసు హుస్సేన్ గౌడ్ లింగాల మహేష్ గౌడ్ రంగు నరేష్ గౌడ్ జిల్లా మధు గౌడ్ అనంతుల నగేష్ గౌడ్ లింగయ్య గౌడ్ అనిల్ గౌడ్ సంతోష్ గౌడ్ సందీప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలి



బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు ఇరుగు పిచ్చయ్య

**మఠంపల్లి జనవరి 6 ప్రజా జ్యోతి** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు మఠంపల్లి మండల కేంద్రంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఇరుగు పిచ్చయ్య ఆధ్వర్యంలో గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎకరానికి 15000 ఇస్తామంటూ దొంగ హామీలు ఇచ్చి నేడు 12000 మాత్రమే ఇస్తామన్న తీరుకు నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఇరుగు పిచ్చయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజా పాలన పేరుతో ప్రజలను నట్టేట ముంచిందని ముఖ్యంగా రైతులను పూర్తిగా మోసం చేసిందని,గత మ్యానిఫెస్టోలో రైతులకు రైతు భరోసా పేరుతో ఎకరానికి 15000 ఇస్తామంటూ కల్లబొల్లి మాటలు చెప్పి నేడు 12000 మాత్రమే ఇస్తామని అది కూడా ఏడాది కాలంగా వాయిదాలు వేస్తూ దేవుళ్లను, పండుగలను అడ్డం పెట్టుకొని కాలం గడుపుతున్నారని, రాష్ట్రంలోని 72 లక్షల మంది రైతులు వీరి మాటలు నమ్మి ఓట్లు వేశారని వారందరినీ నేడు మోసం చేశారని తెలిపారు.గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ రైతులకు రుణమాఫీ, రైతుబంధు ద్వారా సుమారు లక్ష కోట్ల రూపాయల నగదును ఎటువంటి కొర్రీలు లేకుండా రైతుల ఖాతాలో జమ చేసిందని,నేడు ఈ రేవంత్ సర్కారు మాత్రం నానా కొర్రీలు పెడుతూ 30 లక్షల మంది రైతులకు రైతు భరోసా ఎగవేసే ప్రయత్నం చేస్తుందని పిచ్చయ్య మండిపడ్డారు.మాజీ జెడ్పిటిసి బానోతు జగన్ మాట్లాడుతూ రైతులు ఆరుగాలం శ్రమిస్తే మిగిలేది ఏమిలేదని కేసీఆర్ దీర్ఘ దృష్టితో ఆలోచించి దేశానికి అన్నం పెట్టే రైతు బాధపడకూడదని వారికి చేతనైనంతగా సాయం చేయడానికి గత ప్రభుత్వంలో రైతుబంధు పేరిట పెట్టుబడి సాయంగా ఎకరానికి పదివేల రూపాయలు నగదును అందించారని అలాంటిది నేడు ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పూర్తిగా నట్టేట ముంచిందని విమర్శించారు.తెలంగాణ రాష్ట్రంలో రైతు నలుగురికి అన్నం పెట్టే వాడిలా ఉండాలని నలుగురి వద్ద చేయి చాపి అడుక్కునే స్థితికి రావద్దని నాడు కెసిఆర్ బృహత్తర ప్రణాళిక చేపట్టి ఎన్నికల హామీల్లో చెప్పకుండానే రైతు బంధు లాంటి అద్భుతమైన పథకాన్ని తీసుకువచ్చి రైతును రాజును చేస్తే నేడు ఈ మాయమాటల రేవంత్ ఎన్నికల్లో 420 హామీలు ఇచ్చి అన్నింటినీ అమలు చేయకపోగా రైతులని పూర్తిగా దగా చేసి ప్రతి ఏడాది రైతు భరోసా కోసం దరఖాస్తు చేసుకోవాలని తద్వారా రైతులు అడుక్కుతినే వాడిలా చేశారని మండల సీనియర్ నాయకులు మఠంపల్లి మాజీ సర్పంచ్ మన్నెం శ్రీనివాస్ రెడ్డి దుయ్యబట్టారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ కొమ్ము కరుణా సైదులు,మాజీ సర్పంచ్లు కోలాహలం లక్ష్మీనరసింహరాజు,టీక్యా నాయక్, పాండు నాయక్,కొండేటి సుధాకర్ రెడ్డిలు,మాజీ ఎంపీటీసీ నాగు నాయక్,మండల ఉపాధ్యక్షులు ఇరిగేల వెంకట రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ జాల కిరణ్ యాదవ్,మండల సీనియర్ నాయకులు కోటా నాయక్, అయ్యప్ప,మండల బిసి సెల్ అధ్యక్షులు ఎల్లావుల నాగయ్య, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పల్లె మట్టయ్య,వివిధ గ్రామాల పార్టీ అధ్యక్షులు పిండిప్రోలు రామచంద్రయ్య, బత్తుల సైదయ్య,మండల నాయకులు ఇమ్మానుయేలు,బాబు నాయక్,షేక్ నబి,ఆరాల నాగరాజు,కస్తాల మట్టయ్య,అరాల వీరస్వామి మరియు పలువు రైతులు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరుపై బీఆర్ఎస్ నాయకుల నిరసన



**అనంతగిరి జనవరి 06 ( ప్రజా జ్యోతి)** కాంగ్రెస్ ప్రభుత్వం పని తీరుపై బీఆర్ఎస్ నాయకులు మండల కేంద్రం లోని ఎన్టీఆర్ చౌరస్తాలో రైతులకు మద్దతుగా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు,కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ఆదేశాలను సారం మండల నాయకులు నిరసన తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నల్ల భూపాల్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక కార్యకలాపాలు అవలంభిస్తు రైతులకు రైతు భరోసా 15,000/-లు ఎన్నికల సమయంలో ఇస్తానని చెప్పి ఒక సంవత్సరం గడిచాక సర్పంచి ఎన్నికల సమయంలో 12,000/-లు ఇస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందని అన్నారు. ప్రజలకు ఎన్నికలలో ఇచ్చిన 6 గ్యారంటీల హామీలు ఇచ్చి ప్రజలకు మోసం చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వానికే చెల్లుతుందన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలు ఏ ఒక్కటి సరిగా నెరవేర్చకుండా కాలయాపన చేస్తు ప్రజలను పక్క తోవ పట్టిస్తున్నారని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతులకు రైతుభరోసా 15,000/-లు ఇవ్వాలని లేదంటే బీఆర్ఎస్ పార్టీ రైతుల పక్షాన నిరంతరం పోరాటం చేస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గుగులోతు శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు యండి అఫ్జల్,సీనియర్ పార్టీ నాయకులు పి వీరయ్య ,ఐతన బోయిన వెంకటేశ్వర్లు,మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు భుక్యా బోస్, పోర్ల సత్యనారాయణ,ప్రచార కార్యదర్శి ఎస్ డి సైదా, బెల్లంకొండ ఏడుకొండలు మన్నెం హరీష్, సొసైటీ చైర్మన్ హనుమంతరావు, నెలకుర్తి ఉపేందర్, గంగూరి నందు,షేక్ హసన్,గుగులోతు సైదా,శివ,గోపి తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కారం చేయాలి



ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఎం.రాజు

**మఠంపల్లి జనవరి 6 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం బక్కమంతులు గూడెం గ్రామంలో ఉన్న కేజీబీవీ ప్రభుత్వ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సోమవారం టీచర్స్ లేని లోటు విద్యార్థులకు భారం అని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ఏం.రాజు కేజీవిబి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య అందకపోవడము గమనర్హమని ఆయన అన్నారు.కేజీవీబీ ప్రభుత్వం బాలికల పాఠశాలలో టీచర్స్ లేక నేటికీ 28 రోజులు కావస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడంలేదని గత నెల రోజుల నుంచి విద్యార్థులకు పాఠాలు చెప్పడానికి టీచర్స్ లేక విద్యార్థులు ఆందోళనకు గురయ్యారని గత రెండు నెలల నుంచి సిలబస్ కంప్లీట్ కాకపోవడమే బాధాకరమని అన్నారు.టెన్త్ క్లాస్ చదువుతున్న విద్యార్థులు లకు సిలబస్ కంప్లీట్ కాకపోవడము ఆశ్చర్యమని అన్నారు.రాష్ట్రంలో దేశంలో మహిళలు చదువుకోవడానికి విద్య అందని ద్రాక్ష గా మారిందని ఆయన అన్నారు ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు అరకురా వసతులతో ఇబ్బందులు పడుతుందన్నారు కేజీవీబీ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అంది అందని చదువుతోపాటు ఇప్పటికీ బెడ్ షీట్ ఇవ్వలేదు ప్లేట్స్ కూడా ఇవ్వలేని పరిస్థితి ఆశ్చర్యకరమని అన్నారు.హాస్టల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ప్రభుత్వము వెంటనే చర్య తీసుకొని కేజీవీబీ ప్రభుత్వ పాఠశాలలో ఉన్న ఉపాధ్యాయులను వెంటనే నిర్వహించాలని పదవ తరగతి చదువుతున్న పేద విద్యార్థులను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం నాణ్యమైన విద్య అందే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు.ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కేజీబీవీ లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు జీతాలు పెంచాలని చాలీచాలని వేతనాలతో ఇబ్బంది పడుతున్నారని వారు అన్నారు.కాబట్టి వెంటనే కేజీబీవీ పాఠశాలలో విద్యను బోధిస్తున్న వారికి పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిఐటియు నాయకులు పొడిచేటి రాము అశ్విని పావని జ్యోతి రమ్య కల్పన తదితరులు పాల్గొన్నారు.

# ఎన్జీఓస్ కాలనిలో ఆర్చి ప్రారంభోత్సవం

**-అత్యంత ప్రతిష్టాత్మకంగా మూడో వార్డు అభివృద్ధి**
**సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో మూడో వార్డు దిన దిన అభివృద్ధి**

**హుజూర్ నగర్, జనవరి 6 (ప్రజా జ్యోతి):** పట్టణంలోని మూడో వార్డులో ఎన్జీవోఎస్ కాలనీ ఆర్చి, నేమ్ బోర్డు ప్లేట్స్ ప్రారంభోత్సవ కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హుజూర్ నగర్ మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాముల శివా రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అరుణ్ కుమార్ దేశ్ ముక్, మున్సిపల్ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డిశరణి, మూడో వార్డు ప్రజలచే రిబ్బన్ కట్ చేశారు. ఆర్చి తో పాటు చైతన్య స్కూల్ బజారులో చైతన్య నగర్ ఆర్చి శంకుస్థాపన శిలాఫలకాన్ని కూడా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆశీస్సులతో హుజూర్ నగర్ మున్సిపాలిటీ వైస్ చైర్మన్ కోతి సంపత్ రెడ్డి మూడో వార్డ్ నీ అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని అభివృద్ధి చేస్తున్నారని, మూడో వార్డు హుజూర్ నగర్ లో కొత్తగా ఏర్పడ్డ కాలనీ కావడంతో కొత్తగా అన్ని రోడ్లు, డ్రైనేజీలు కూడా అభివృద్ధి చేయాల్సిన పరిస్థితులు ఉన్న నేపథ్యంలో 2020 సంవత్సరంలో మూడో వార్డు ప్రజల తరపున కౌన్సిలర్ గా ఎన్నికై అతి తక్కువ కాలంలోనే సిసి రోడ్లు, డ్రైనేజీలు పూర్తి చేయడం హర్షించదగ్గ విషయమన్నారు. హుజూర్ నగర్ లో మొట్ట మొదటిసారిగా ప్రతి వీధికి రోడ్డు నెంబర్లు ఏర్పాటు చేసిన ఘనత కూడా సంపత్ రెడ్డికే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కొమ్ము శ్రీను, ఓరుగంటి నాగేశ్వరరావు, ములకలపల్లి రామ్ గోపి, వేముల వరలక్ష్మి నాగరాజు, చిలక బత్తిని సౌజన్య ధనుంజయ్, బోల్లెద్దు జైల్ ధనమ్మ, ఫణి రెడ్డి, వెల్లండ సరిత వీరారెడ్డి, త్రివేణి, కారింగుల విజయ వెంకటేశ్వర్లు, కుంట సైదులు ఉపేంద్ర, అట్లూరి మంజుల హరిబాబు, గాయత్రి భాస్కర్, అమర బోయిన సతీష్, జక్కుల వీరయ్య, ఎడ్ల విజయ్, యరగాని గురవయ్య, గంగరాజు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చలకూరి బాబు, జక్కుల మల్లయ్య, మోదాల సైదులు, రామ్మూర్తి, లాలు, బెల్లంకొండ వెంకటనారాయణ, నందిగామ శ్రీను, కిరణ్, తేజావత్ రవి నాయక్, తేజావత్ సైదులు నాయక్, కంకణాల పుల్లయ్య, ముశం సత్యనారాయణ, బొడ్డు గోవిందరావు, బెల్లంకొండ వెంకట్ నారాయణ , ఎస్వి చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు సులువ చంద్ర శేఖర్, రెడపంగు రాము, దగ్గుబాటి బాబురావు, కస్తాల సైదులు, కస్తాల రవీందర్, పిల్లి శివ, పార సాయి నాయుడు, కుక్కడపు సాయి, గుంజ గౌతం ,జయంత్, గోపి నాయుడు, గడ్డం అంజయ్య, వీరేష్, శ్రీనివాస్ రెడ్డి, గుండు నరేష్ ,బచ్చలకూర కృష్ణ, వార్డు ప్రజలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు.






## ఆలేరులో ఆరుట్ల కమలాదేవి-రామచంద్రారెడ్డి స్మారక క్రీడోత్సవాలు ప్రారంభం

* ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో క్రీడలు
* క్రీడల ప్రారంభ కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కూనంనేని

**ఆలేరు, జనవరి06(ప్రజాజ్యోతి):** ఆలేరు మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాల క్రీడా మైదానంలో సోమవారం రోజు సాయుధ పోరాట యోధులు ఆరుట్ల కమాలదేవి రామచంద్ర రెడ్డి స్మారక క్రీడోత్సవాలను ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ క్రీడల ప్రారంభ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పాల్గొని ఆరుట్ల దంపతులకు నివాళులు అర్పించారు. అనంతరం క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి నుండి విముక్తి కోసం పోరాటాలు నిర్వహించిన మహనీయులు కామ్రేడు కట్కూరి రామచంద్ర రెడ్డి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్లు,ఆరుట్ల ఫౌండేషన్ సభ్యులు, వ్యాయమ ఉపాధ్యాయులు,క్రీడాకారులు, సిపిఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు గారు కె ఎస్ ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కట్కూరి రామ్ గోపాల్ రెడ్డి, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కళ్లెం కృష్ణ, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, ఆలేరు గుట్ట మండల కార్యదర్శిలు కనకయ్య, మహేందర్, పరుష రాములు, ఆంజనేయులు, దార బోధయ్య, గొట్టిపాముల రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆటోలలో ప్రయాణించే మహిళల పట్ల సత్ప్రవర్తనను కలిగి ఉండాలి

* ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించాలి
* ఆటో డ్రైవర్లకు అవగాహన అవసరం
* డ్రైవర్లు విధిగా జీవిత భీమా చేయించుకోవాలి
* హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు

**హుజూర్ నగర్ జనవరి 06 (ప్రజా జ్యోతి)** ఆటోలలో ప్రయాణించే మహిళల పట్ల డ్రైవర్లు సత్ప్రవర్తనను కలిగి ఉండాలనీ హుజూర్‌నగర్ సీఐ చరమంద రాజు అన్నారు. సోమవారం పట్టణం లోని సర్కిల్ కార్యాలయంలో స్థానిక ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మితిమీరిన వేగం, నిర్లక్ష్యం, ట్రాఫిక్ అవగాహనా లోపం, మద్యం తాగి వాహనాలు నడపడం వంటి కారణాల వల్లనే నిత్యం రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని ట్రాఫిక్ నిబంధనలు ఎంత కఠినంగా ఉన్నా ఎన్ని చలాన్లు విధించినా వాహన దారులు చేసే చిన్న చిన్న తప్పిదాల వల్లే ప్రమాదాలు జరిగి ఎంతో మంది అమాయకులు ప్రాణాలు కోల్పోతున్నారని తెలిపారు. డ్రైవర్లు విధిగా జీవిత భీమా చేయించుకోవాలని బీమా చేయించడం వల్ల డ్రైవర్లకు కలిగే లాభాలను వివరించారు. ఆటోలలో ప్రయాణించే మహిళల పట్ల మంచి ప్రవర్తన కలిగి ఉండాలని సూచించారు ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హుజూర్‌నగర్ ఎస్ఐ ముత్తయ్య పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## మండల వాసికి సావిత్రిబాయి పూలే అవార్డు



**నాగారం జనవరి 6 ప్రజా జ్యోతి.** రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని అధికారికంగా నిర్వహించాలని నిర్ణయించి సావిత్రిబాయి పూలే జయంతిని ఉమెన్స్ టీచర్స్ డే గా ప్రకటించి ఉత్తమ సేవ చేసిన మహిళలను గుర్తించి అవార్డులో అందజేశారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రజా సేవ చేసిన నాగారం మండల పరిధి లోని మామిడిపల్లి గ్రామవాసి మొల్కాపురి శ్రీలత ను సావిత్రిబాయి పూలే అవార్డుకు ఎంపిక చేశారు. హైదరాబాదులోని రవీంద్రభారతిలో అవార్డును అందుకున్నట్లు ఆమె తెలిపారు. మండల వాసికి అరుదైన అవార్డు దక్కడంతో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## అంగన్వాడి కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనితా రామచంద్రన్



**మిర్యాలగూడ, జనవరి 06,( ప్రజాజ్యోతి ):** పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రం -2 ను సోమవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ అనిత రామచంద్రన్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్వాడి కేంద్రంలోని రికార్డ్స్ ను తనిఖీ చేశారు. ఫ్రీ స్కూల్ కిట్ లోని స్టోరీ బుక్స్ ను పరిశీలించి, విద్యార్థులతో సంభాషించి చదువు పట్ల వారి అవగాహనను పరిశీలించారు. బియ్యం, పాలు,నూనె, పప్పు, బాలామృతం తదితర సామాగ్రిని పరిశీలించారు. బాలలకు, గర్భిణీలకు, అందించే ఆహార విషయంపై అడిగి తెలుసుకున్నారు. అంగన్వాడీ లో ఏమన్నా సమస్యలు ఉన్నాయా అని ఆరా తీశారు. స్త్రీ శిశు సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ పెట్టి పనిచేస్తుందని, నాణ్యమైన ఆహార పదార్థాలు అందించడంతోపాటు విద్యాబుద్ధులు నేర్పుతూ అంగన్వాడీలు వారికి వెన్నుదన్నుగా నిలవాలని కోరారు. మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాట్లాడుతూ విధి నిర్వహణ పట్ల బాధ్యతాయుతంగా పనిచేయాలని, నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. సమస్యలే ఉన్న నేరుగా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ హరిబాబు, జిల్లా సంక్షేమ అధికారిణి కె. కృష్ణవేణి, సిడిపిఓ ఆర్.మమత, సెక్టార్ సూపర్వైజర్ నజీమా బేగం, కోఆర్డినేటర్ కవిత, అంగన్వాడి టీచర్ చిన్నమ్మ, ఆయా తదితరులు పాల్గొన్నారు.

## ఆంగ్ల సంవత్సరం క్యాలెండర్ ఆవిష్కరణ భక్త మార్కండేయ



**చిట్యాల జనవరి 06ప్రజాజ్యోతి** చిట్యాల పట్టణంలోని శివాలయంలో సోమవారం భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఆలయంలో ప్రత్యేక పూజలు జరిపిన అనంతరం సంఘం పెద్దలు, పద్మశాలి కులస్తులు క్యాలెండర్ ను ఆవిష్కరించారు. మొదటిసారిగా సంఘం ఆధ్వర్యంలో దాతల సహకారంతో క్యాలెండర్ ను ప్రచురించడం పట్ల పద్మశాలి కులస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో భక్త మార్కండేయ పద్మశాలి సంక్షేమ సంఘం అధ్యక్షులు జెల్ల మనోహర్, ప్రధాన కార్యదర్శి గంజి వెంకటేశం, కోశాధికారి కుకుడాల గోవర్ధన్, సహాయ కార్యదర్శి మిర్యాల ప్రకాష్, చేపూరి శ్రీనివాస్, కస్తూరి కృష్ణమోహన్, కోట దయాకర్, గంజి కృష్ణయ్య, భోగ యాదగిరి, రాపోలు లక్ష్మయ్య, పెద్ది దేవేందర్, గంజి యాదగిరి, తడక మురళి, సంగిశెట్టి మనోహర్, గుర్రం బిక్షపతి, జిల్లా శ్రీనివాస్, రచ్చ దామోదర్, గండూరి శ్రీనివాస్, మిర్యాల హరికృష్ణ, సూరేపల్లి సత్యనారాయణ, గండూరి రమేష్, గంజి యాదగిరి, తాటి సాయి, ఆనందం వెంకటేశం, పొట్టబత్తిని రఘు సంగిశెట్టి పురుషోత్తం, గుజ్జరి యాదగిరి, సంగిశెట్టి సహదేవులు, మిరియాల గోవర్ధన్, సంగిశెట్టి నరసింహ, మిరియాల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## సోమవరం సొసైటీ పరిధిలో పెద్ద చెరువులో సీసీ కెమెరాలు ఏర్పాటు

**నేరేడు చర్ల జనవరి 6(ప్రజా జ్యోతి)** నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో ఎస్సై రవీందర్ నాయక్ సమక్షంలో పెద్ద చెరువులో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారు సోమవరం చెరువులో చేపల కోసం ఎటువంటి దొంగతనాలకి పాల్పడవద్దని దీని వలన మరణాలు సంభవిస్తున్నాయని ఒకవేళ చాపల కోసం దొంగతనానికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని ఆయన. అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మరియు సీనియర్ నాయకులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి

మంగళవారం,7 జనవరి 2025

# టి. ఎస్. యు. టి. ఎఫ్. క్యాలెండర్ ఆవిష్కరణ




**రాజాపేట, జనవరి 6 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజపేట మండల శాఖ ఆధ్వర్యంలో టీఎస్ యుటిఎఫ్ క్యాలెండర్ ను సోమవారం మండల తహశీల్దార్ మల్యాల దామోదర్ మండల పరిషత్ అభివృద్ధి అధికారి కె.నాగవేణి ల చేతుల మీదుగా ఆవిష్కరణ చేశారు . ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రాపోలు మధుసూదన్ , జూల మహేందర్ , ఉపాధ్యక్షులు రామకృష్ణ , కోశాధికారి అఖిల్ , సీనియర్ నాయకులు లెనిన్ , మహిపాల్ రెడ్డి , జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ జూకంటి కరుణాకర్ , మండల కార్యవర్గ సభ్యులు చింతకింది శ్రీనివాస్ , నరేష్ ,రాజాపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సంజీవరెడ్డి , ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# తారకరామా కాంప్లెక్స్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీ ఎన్నిక



**హాలియా,జనవరి6(ప్రజా జ్యోతి):** హాలియా మున్సిపాలిటీ లోనీ శ్రీ తారకరామా కమర్షియల్ కాంప్లెక్స్ ఓనర్స్ అసోసియేషన్ కమిటీని సోమవారం నిర్వహించిన సమావేశంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులుగా రావిరాల నరసయ్య,మంచుకొండ వెంకటేశ్వర్లు,అధ్యక్షులుగా బచ్చు సతీష్,ఉపాధ్యక్షులుగా బూడిద గోవిందు,సముద్రాల అరవింద్, గౌరవ సలహాదారులుగా కొండూరు వెంకటేశ్వర్లు,ముజ్జ మాల్యాద్రి, ప్రధాన కార్యదర్శిగా వర్కాల రఘు, జాయింట్ సెక్రటరీగా దేవరశెట్టి శ్రీనివాస్,గార్లపాటి మహేష్, కోశాధికారిగా చిలకల కాశయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీగా ఉప్పల శ్రీనివాస్,యాద దేవలోకం, కార్యవర్గ సభ్యులుగా గుమ్మిడి శివ, కేస శేఖర్,నీల మనోహర్,ఊర రమేష్,పున్న జగన్నాథములను ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ కాంప్లెక్స్ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని శాలువాలు పూలమాలలతో ఘనంగా సన్మానించారు.

# టిఎస్ యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ

*** క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న టిఎస్ యుటిఎఫ్ ఆలేరు మండల శాఖ**

**ఆలేరు, జనవరి 06(ప్రజా జ్యోతి):**టిఎస్ యుటిఎఫ్ ఆలేరు మండల శాఖ ఆధ్వర్యంలో 2025 నూతన సంవత్సర డైరీ, క్యాలెండర్లను ఆలేరు మండల విద్యాధికారిణి లక్ష్మి ఏమ్మార్సీ లో ఆవిష్కరించారు.అనంతరం యుటిఎఫ్ మండల కార్యవర్గ సభ్యులు ఆలేరు ఎమ్మార్వో ఆఫీస్,ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో,స్థానిక పోలీస్ స్టేషన్, జడ్పిహెచ్ఎస్ ఆలేరు బాయ్స్, గర్ల్స్ పాఠశాలల్లో క్యాలెండర్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ మండల అధ్యక్షుడు ఎర్రగోల వెంకటేష్ యాదవ్,ప్రధాన కార్యదర్శి ఎండి సయ్యద్, కోశాధికారి జూకంటి అంజయ్య ,సభ్యులు భాస్కరా చారి,సత్యనారాయణ,సిద్ధేశ్వర్,పరమేశ్వర్,టిపిఆర్పిఎ సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మకంటి బాలరాజు తదితరులు పాల్గొన్నారు .




# లాటరీలో ఎంపికైన వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వాలి

**ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి**

**ప్రారంభమైన దీక్షలు**

**నల్గొండ, జనవరి 6 (ప్రజా జ్యోతి)** నల్గొండ పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లాటరీ ద్వారా ఎంపిక చేసిన వారికి వెంటనే స్వాధీన పరచాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ ఆధ్వర్యంలో పెద్ద గడియారం సెంటర్లో 6 నుండి 10 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టారు. మొదటి రోజు దీక్షలను ప్రారంభించడానికి సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి పాల్గొని దీక్షలో పాల్గొంటున్న వాళ్ళందరికీ పూలమాలవేసి దీక్షలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో గత ప్రభుత్వ హయాంలో నిరుపేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇస్తామని చెప్పేసి మండలాలు, పట్టణ ప్రాంతాల్లో డబల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మాణం చేపట్టి అర్హులైన పేదలకు ఇవ్వలేకపోయిందని ఆరోపించారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సరం గడుస్తున్న నిరుపేదలకు ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నదని విమర్శించారు. ముఖ్యంగా నల్లగొండ పట్టణంలోని ఐదో వార్డ్ లో 2017 సంవత్సరంలో 552 ఇండ్లకు గాను 267 కోట్లు ఖర్చు చేసి పేద ప్రజలకు ఇవ్వకుండా నిరుపయోగంగా ఉండడం వలన మందు బాబులకు అడ్డాగా మారిందని, అసాంఘిక కార్యక్రమాలకు అడ్డంగా మారిందన్నారు. 2023 సంవత్సరంలో 48 వార్డులలో లాటరీ పద్ధతుల్లో లబ్ధిదారులు గుర్తించినా ఇప్పటివరకు వాళ్లకు ఇల్లు స్వాధీనం చేయకపోవడం చాలా దురదృష్టకరం అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించి వెంటనే వారికి జనవరి 26 తారీకు వరకు ఇండ్లను స్వాధీన పరచాలని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ వారికి సిపిఎం పార్టీగా సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారు చేసే



పోరాటాల్లో అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల పోరాట సాధన కమిటీ కన్వీనర్ అవుట రవీందర్ మాట్లాడుతూ ఒక నెల రోజుల నుండి కలెక్టర్, తాసిల్దార్ కు దరఖాస్తు రూపంలో విషయాన్ని తెలియజేశామని తెలిపారు. నల్లగొండ పట్టణంలో లాటరీ ద్వారా ఎన్నికైన ల లబ్ధిదారులందరికీ వెంటనే డబల్ బెడ్ రూమ్ ఇండ్లను స్వాధీన పరచాలని ఈనెల 26 వరకు వారికి స్వాధీనం పరచని యెడల ఫిబ్రవరి మొదటి వారంలో ప్రత్యేక కార్యక్రమంలోనికి వెళ్లి లాటరీ ద్వారా ఎన్నికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను సమీకరించి వారితో గృహప్రవేశాలు చేయించడం కొరకు పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు హాషం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి. సలీం, పార్టీ టౌన్ కమిటీసభ్యులు తుమ్మల పద్మ , అద్దంకి నరసింహ, కుంభం కృష్ణారెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, దండెంపల్లి సరోజ, ఊటుకూరు మధుసూదన్ రెడ్డి, భూతం అరుణకుమారి, సీతా వెంకటయ్య, డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులు ఎస్ కే లతీఫ్, ఎండి. సుల్తాన్, రజిని, విశాలాక్షి, కల్లూరు లక్ష్మి, వీ. సులోచన, ఫాతిమా బేగం, పొట్ట బత్తిని పావని, రజని, సుల్తానా, నగిన, విజయలక్ష్మి, సూరపల్లి మల్లిక, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇంట్లో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలి



సిపిఎం డిమాండ్

**నల్గొండ, జనవరి 6 (ప్రజా జ్యోతి)** నలగొండ పట్టణంలోని గొల్లగూడ హాస్పిటల్ నుండి పెద్ద బండ వరకు రోడ్డు వెడల్పులో ఇల్లు కోలిపోయిన బాధితులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో మొదటి ప్రాధాన్యత కల్పించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మాజీ కౌన్సిలర్ ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య కోరారు. సోమవారం సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం రోడ్ వెడల్పు కార్యక్రమం చేపట్టిన సందర్భంలో జిల్లా కేంద్ర హాస్పిటల్ నుండి పెద్ద బండ సెంటర్ వరకు సుమారు 60 ఇండ్లు పూర్తిగా, కొన్ని పాక్షికంగా కోల్పోయినారని అన్నారు. ప్రభుత్వం స్థలం తీసుకున్నప్పటికీ ఎలాంటి నష్టపరిహారం ఇవ్వలేదు. మిగిలిన స్థలంలో ఇల్లు కట్టుకున్న వారికి ఐదు లక్షల రూపాయలు ఆర్థిక సహకారం అందిస్తామని గత ప్రభుత్వం హామీ ఇచ్చిందని అన్నారు. ప్రభుత్వం కేటాయించిన స్థలాల్లోనే ఇల్లు నిర్మించుకొని ఒక ఇంట్లో మూడు నాలుగు కుటుంబాలు జీవనం కొనసాగిస్తున్నారని అన్నారు. వీరందరూ ఆర్థికంగా వెనుకబడిన నిరుపేదలు. ఇండ్లు కోలిపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో 20, 42, 43 వార్డు పరిధిలో రోడ్డు వెడల్పు లో ఇండ్లు కోల్పోయిన బాధితులకు రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ తో సంభంధం లేకుండా పొజిషన్ ఆధారంగా ఇందిరమ్మ ఇంటి మంజూరు చేసి ఆదుకోవాలని కలెక్టర్ ను కోరారు..ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు గాదె నరసింహ, రోడ్డు వెడల్పులో ఇల్లు కోల్పోయిన బాధితులు సుంకరబోయిన లక్ష్మి, మన్నె శంకర్, కొత్త అశోక్, లక్ష్మి , చింతల, సైదమ్మ చింతల యాదమ్మ, బోళ్ళ రమేష్ , బోళ్ల రాము, సోమ గాని లక్ష్మణ్, సోమ గాని రాము, వై. సుజాత, కొత్త సోమలింగం, బోయ పెల్లి చంద్రమ్మ, జి. మంగమ్మ, కే. జ్యోతి, మచ్చ లింగయ్య, ఖమ్మంపాటి మారయ్య,తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఇచ్చిన హామీలను అమలు చెయ్యాలి

***ఉప తహాశీల్దార్ కి వినతిపత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు**



**ఆలేరు జనవరి 06(ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలోని తహాశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల ముందు కామారెడ్డి లో కాంగ్రెస్ పార్టీ చేసిన బీసీ డిక్లరేషన్ లో గంగపుత్రులకు ఆక్వాకల్చర్ క్యాప్టివ్ సీడ్ నర్సరీలు, గౌడ్ కులస్తులకు ఈత చెట్ల పెంపకానికి, మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు ,పద్మశాలీలకు భువనగిరిలో మెగా పవర్ లూమ్ క్లస్టర్, రజకులకు రాష్ట్ర వ్యాప్తంగా ధోబి ఘాట్ల ఆధునికరణ కోసం పది కోట్ల రూపాయల కేటాయింపు, మంగలి కుమ్మరి వడ్రంగి స్వర్ణకారులకు 90%తో సబ్సిడీతో టూల్ కిట్లు,పేద బీసీ విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ చేస్తామని డిక్లరేషన్ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం నేటి వరకు కూడా అమలు చేయకుండా బీసీలను మోసం చేస్తూ పబ్బం గడుపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే అమలు పరచాలని బిజెపి ఓబీసీ మోర్చా పట్టణఅధ్యక్షుడు ఎగ్గిడి సంపత్ ఆధ్వర్యంలో డిప్యూటీ తాసిల్దారుకి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓబీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శులు వడ్డేమాన్ నరేందర్,కళ్లెంరాజుగౌడ్, కిసాన్ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి బందెలసుభాష్, బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కంతుల శంకర్ ,బూత్ అధ్యక్షులు వెలగల వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# త్రిపురవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పునర్ధరించాలి

**అనంతగిరి జనవరి 06 ( ప్రజా జ్యోతి)** త్రిపురవరం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని పునర్ధరించాలని కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం వెంకటరెడ్డి అన్నారు. గతంలో త్రిపురవరం సహకార సంఘం ఉన్న సమయంలో రైతులకు అన్ని విధాలుగా మేలు జరిగిందని చెప్పారు. అన్ని వసతులతో కూడిన భవనాలు సదుపాయాలు ఉన్నప్పటికీ తెల్లబల్లి సహకార సంఘంలో కలపడం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. త్రిపురారం సహకార సంఘంలో ఐదు గ్రామాలు కలుపుకొని 1500 వందల రైతుల సభ్యత్వాలు ఉన్నాయని తెలియజేశారు.గతంలో ఉన్న త్రిపురవరం సహకార సంఘానే రైతులకు అన్ని విధాల మేలు జరిగే విధంగా పునర్ధరించాలని కోరారు.



# సమగ్ర శిక్ష ఉద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ

*ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలి
* లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని
*28వ రోజుకు చేరిన సమ్మె
*జిల్లా సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం




**నల్గొండ జనవరి 6(ప్రజా జ్యోతి)** సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ నలగొండ జిల్లా కలెక్టరేట్ ముందు 28వ రోజు కూడా సమ్మె కొనసాగింది సమ్మెలో భాగంగా ఆట పాట మాట తో దూం ధాం నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మొలుగూరి కృష్ణ బొమ్మగాని రాజు మాట్లాడుతూ సమగ్ర శిక్షా ఉద్యోగులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు న్యాయం చేయాలని కానీ ప్రజా ప్రతినిధులు మరియు అధికారులు సమ్మె విరమించాలని ఉద్యోగాలు తీసేస్తాం అని బెదిరిస్తున్నారని ఇది ఎంత వరకు న్యాయం అని ఆవేదన వ్యక్తం చేశారు.
ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నరేష్ శంకర్ ఆధ్వర్యంలో దీక్షకు మద్దతుగా భారీ ఎత్తున తరలి వచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఈరోజు పూర్తిగా కస్తూర్బా పాఠశాలలో మండల విద్యావనుల కేంద్రాలలో విద్యాసంబంధ అనేక పనులు ఆగిపోయాయని తక్షణమే విద్యార్థుల యొక్క మేలుకోరి సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యలు ముఖ్యమంత్రి పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అసెంబ్లీ ముట్టడిస్తామని విద్యార్థుల శ్రేయస్సు కోసం ఏ పోరాటం చేయడానికి అయినా సిద్ధంగా ఉన్నామని తెలిపారు రాష్ట్ర హైకోర్టు తీర్పును అడ్డుపెట్టుకొని సమగ్ర శిక్షా ఉద్యోగులకు మొండి చేయి చూపుతున్నారని దానికన్నా ముందే సుప్రీంకోర్టు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పు ఇచ్చిందని దాన్ని ఎందుకు రాష్ట్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవట్లేదని ప్రశ్నించారు. వెంటనే వీరి ఒక్క న్యాయమైన డిమాండ్ లను పరిష్కరించాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉధృతం చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కంచర్ల మహేందర్, క్రాంతి కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కొండ చంద్రశేఖర్, ఎమ్ నీలాంబరి, మహిళా అధ్యక్షురాలు గుమ్మల మంజులారెడ్డి, మహిళా కార్యదర్శి మేడి సావిత్రి, అసోసియేట్ ప్రెసిడెంట్ వి. సావిత్రి , కోశాధికారి పాలడుగు పుష్పలత,సాయిలు , ఉపాధ్యక్షులు వెంకట్, జి వెంకటేశ్వర్లు,ఎర్రమల్ల నాగయ్య, ప్రచార కార్యదర్శి చందపాక నాగరాజు,బంటు రవి, లలిత, కొండయ్య, యాదయ్య, యాట వెంకట్, జి వెంకటేశ్వర్లు,ధార వెంకన్న,దారం శ్రీనివాస్, ఇటికాల రమేష్, వసంత, సుజాత, మంగ నిరంజన్, చెరక వెంకటకృష్ణ,వేముల నాగయ్య, సుంకోజు భిక్షం, రాగిపని బిక్షమా చారి, మొయిజ్ ఖాన్, నర్సింగోజు జానకి రాముల, అజీమ్ బాబా,పరమేశ్,నాగభూషణం చారి, రహీం, పాండు నాయక్,కారింగు జానయ్యా, జెల్ల చంద్రమౌళి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన హమాలి రేట్ల జీవోను వెంటనే విడుదల చేయాలి

* అప్పటివరకు పోరాటం ఆగదు
* రేట్ల పెరుగుదల విషయంలో సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్య వైఖరి ఆలంబిస్తున్నారు
* హమాలి కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలి
* సొంత గోదాంలు ఏర్పాటు చేయాలి
* ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి




**నల్గొండ, ప్రజాజ్యోతి ప్రతినిధి:** సివిల్ సప్లై హమాలి కార్మికులకు పెరిగిన హమాలి రేట్ల జీఓ విడుదల చేసేదాకా పోరాటమాపే ప్రసక్తి లేదని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి, సివిల్ సప్లై హమాలి యూనియన్ జిల్లా అధ్యక్షులు పల్లా దేవేందర్ రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు సివిల్ సప్లై కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ రెండు సంవత్సరాలకు ఒకసారి జరిగే అమాలి రేట్ల పెరుగుదల విషయంలో సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు నిర్లక్ష్య వైఖరి ఆలంబిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ లో అగ్రిమెంట్ జరిగినప్పటికీ జీఓ విడుదల చేయడంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని అన్నారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలి రేట్లు పెరగడం లేదని అయినప్పటికీ సివిల్ సప్లై కార్పొరేషన్ అధికారులు ఇస్తానన్న రేట్ల ప్రకారమే చేస్తామని అంగీకరించామని అన్నారు. ఒప్పుకున్న రేట్ల జీవో కూడా విడుదల చేయకుండా ఎందుకు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నారని ప్రశ్నించారు. అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసి సంవత్సరం దాటినా ఇంకా రేపు, మాపు అంటూ కాలం గడుపుతున్నారని ఆరోపించారు. రూ. 26 నుంచి రూ. 29 పెరిగిన హమాలి రేట్లు వెంటనే అమలు చేయాలని అన్నారు. సంవత్సర కాలంగా పెండింగ్ లో ఉన్న ఏరియర్స్ బకాయిలు మొత్తం ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. సమస్యకు పరిష్కారం ఆలోచించకుండా బెదిరింపులకు పాల్పడుతూ పోలీస్ శాఖను అడ్డం పెట్టుకొని పనులు చేయించాలని చూడడం విచారకరమని అన్నారు. అమాలి కార్మికులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని సొంత గోదాంలో ఏర్పాటు చేయాలని ఆయన కోరారు. ధర్నా అనంతరం జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠికి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై హామాలిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి దోనకొండ వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు శ్రీనివాస్, భద్రయ్య, ఆంజనేయులు, నాగరాజు, వెంకటయ్య, లింగయ్య, లింగస్వామి, జానయ్య, మహేష్, నాగయ్య, కృష్ణయ్య, పూల శ్రీను, రఘు, చంటి, ధర్మ, సత్యం, లక్ష్మయ్య, అశోక్, అంజి, లింగం, తదితరులు పాల్గొన్నారు.

# యశోద ఆస్పత్రి ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం




మోకాళ్ల నొప్పులకు రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్
డాక్టర్ దాచేపల్లి సునీల్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 06(ప్రజాజ్యోతి):** మోకాలు నొప్పులతో బాధపడే వారికి అత్యాధునిక పద్ధతి అయిన రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఆపరేషన్ ఎంతో ఉపయోగపడుతుందని సోమాజిగూడ యశోద ఆసుపత్రి డాక్టర్ దాచేపల్లి సునీల్ అన్నారు.సూర్యాపేట జిల్లా కేంద్రంలోని విద్యానగర్ జాజు హోటల్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హైదరాబాదులోని గాంధీ మెడికల్ కాలేజీలో చదువు అభ్యసించిన అనంతరం 10 సంవత్సరాలు లండన్ లో అత్యాధునిక పద్ధతుల ద్వారా శిక్షణ పొందానని 2014లో భారతదేశానికి వచ్చి ఇప్పటివరకు అన్ని రకాల ఆపరేషన్స్ కలిపి 18000 పైగా చేశానని తెలిపారు.భారతదేశంలో నేను చేస్తున్న సేవలు గుర్తించి బ్రైటింగ్ టన్ హాస్పిటల్ మాంచెస్టర్ ఉత్తర కొరియా వారు ఆరు నెలల క్రితం నా సేవల గాను స్వర్ణ పథకం అదేవిధంగా టైమ్స్ ఆఫ్ ఇండియా హెల్త్ సైన్స్ వారు నా సేవలో ఒక నెల క్రితం లెజెండ్ ఇన్ రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ అవార్డుని అందించారని పేర్కొన్నారు.మోకాళ్ళ అరుగుదలను ఎవరు నిర్లక్ష్యం చేయవద్దని నిత్య జీవితంలో ఇబ్బందుల కు గురికాకుండా ఉండాలంటే ఈ పద్ధతి ఎంతో ఉపకరిస్తుందని తెలిపారు.ఈ ఆపరేషన్ అనంతరం స్వల్ప సమయంలో ఫిజియోథెరపి పద్ధతి ద్వారా ఆపరేషన్ చేసుకున్న పేషెంట్స్ త్వరగా కోలుకునే అవకాశం ఉంటుందని,ఇటీవల సూర్యపేట కు చెందిన అర్చకులు మంత్రమూర్తి శంకరమూర్తి,రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగి సంజీవరావు,రోబోటిక్ జాయింట్ రీప్లేస్మెంట్ ఎంతో ఉపయోగకరంగా ఉందని ఆపరేషన్ అనంతరం త్వరగా కోలుకున్నామని చెప్పారు.ఆరోగ్య భద్రత,జర్నలిస్ట్ హెల్త్ స్కీమ్,ఈ హెచ్ ఎస్,అన్ని రకాల ఇన్సూరెన్సులు వర్తిస్తాయని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో సోమాజిగూడ యశోద ఆసుపత్రి సీనియర్ మేనేజర్ యు,పరమేష్ అసిస్టెంట్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప యాత్ర సందర్భంగా కాలనీవాసులకు అన్నదానం

* అన్నదానం చేస్తున్న అయ్యప్ప భక్తులు



**ఆలేరు, జనవరి 6 (ప్రజాజ్యోతి):** 41 రోజులు అయ్యప్ప దీక్ష చేసిన స్వాములు సోమవారం అయ్యప్ప యాత్రలో భాగంగా అయ్యప్ప దీక్ష ముగిసిన సందర్భంగా ఆలేరు పట్టణంలో 12వ వార్డుకు చెందిన కాలనీవాసులకు అన్నదానం చేశారు. ఉదయం అయ్యప్ప స్వాములు ఇరుముడి కట్టుకున్న అనంతరం ప్రారంభించే ముందు అయ్యప్ప స్వాములు కుటుంబీకులకు, కాలనీవాసులకు ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య అన్నదానం చేశారు.

# అక్రమంగా తరలిస్తున్న ఎద్దులు, దున్న కుర్రల పట్టివేత



**గరిడేపల్లి,జనవరి 06(ప్రజా జ్యోతి):** అక్రమంగా ఎద్దులను తరలిస్తున్న వాహనాలను పట్టుకున్న సంఘటన సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగింది. స్థానిక ఎస్ఐ చలిగంటి నరేష్ తెలిపిన వివరాల ప్రకారం గరిడేపల్లి మండల కేంద్రంలోని పొనుగోడు X రోడ్ వద్ద సిబ్బందితో కలిసి వాహనాలు తనిఖీ చేస్తుండగా సూర్యపేట నుంచి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన పల్నాడు జిల్లా గురజాల సంతకు 8వాహనాలలో ఎద్దులు, దున్న కుర్రలను రవాణా చేస్తూ అనుమానాస్పదంగా ఉండడంతో వెంటనే వాటిని పక్కకు ఆపి తనిఖీ చేశామని, ఆయా వాహనాలలో ఎద్దులు(31), దున్నపోతులు(10) లను ఆహారం,నీరు అందించకుండా అత్యంత కిరాతకంగా కట్టివేసి ఉన్నట్లు గుర్తించినామన్నారు. అంతేకాకుండా వాటికి సంబంధించి ఎటువంటి మెడికల్ అధికారి పత్రాలు కూడా లేకపోవడంతో పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు.

# కన్నుల పండువగా శ్రీ రుక్మిణి దేవి పాండురంగ స్వామి కళ్యాణం

**భూదాన్ పోచంపల్లి, జనవరి 06 (ప్రజాజ్యోత** పట్టణ కేంద్రంలోని మార్కండేయ స్వామి ఆలయంలోని పాండురంగ స్వామి భజన మండలి 50వ స్వర్ణోత్సవాలలో భాగంగా సోమవారం రోజున శ్రీ రుక్మిణి దేవి పాండురంగ స్వామి కళ్యాణం అంగ రంగ వైభవంగా జరిగింది. అనంతరం అన్నప్రసాద వితరణ చేశారు. సాయంత్రం రుక్మిణి దేవి పాండురంగ స్వామి ఊరేగింపు పట్టణ ప్రధాన పురవీధుల గుండా తలమేళ కోలాటా నృత్యాప్రదర్శనతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలోమున్సిపల్ చైర్ పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మి శ్రీనివాస్ జిల్లా కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం రాష్ట్ర నాయకులు కర్నాటి ధనుంజయ్య పోచంపల్లి బ్యాంక్ చైర్మన్ తడక రమేష్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు భారత లవ కుమార్ నాయకులు భారత పురుషోత్తం అంకం మురళి భోగ స్వామి భారత రాజేంద్రప్రసాద్ మార్కండేశ్వర దేవాలయ చైర్మన్ సీత సత్యనారాయణ పాండురంగ భజన మండలి అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చక్రాల నరసింహా పుప్పాల నాగేశ్వర్ భారత వెంకటేశం దోర్నాల శ్రీనాథ్ కొంగరి పందారినాథ ప్రతినిధులు గుండు వెంకటేశం గుత్తికొండ పెంటయ్య ఎలగందుల సదా నందం రవీందర్ నోముల అశోక్ కృష్ణ భజన మండలి సభ్యులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# ఎస్ టి యు డైరీ, క్యాలెండర్ ఆవిష్కరణ




**హుజూర్ నగర్, జనవరి 6( ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయుల సమస్యల సాధనకై ఎస్ టి యు అవిశ్రాంతంగా పోరాడుతున్నదని హుజూర్ నగర్ మండల విద్యాధికారి సైదా నాయక్ అన్నారు. హుజూర్ నగర్ క్యాంప్ హైస్కూల్లో మండల నోడల్ అధికారి బి శ్రీనివాసరెడ్డి తో కలిసి ఎస్టియు డైరీ క్యాలెండర్లను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ విద్యారంగపై పరిరక్షణకు ఎస్టియు చేస్తున్న కృషిని ఆయన ప్రశంసించారు. ఎస్ టి యు మండల అధ్యక్ష కార్యదర్శులు అత్తి వెంకటేశ్వర్లు, షేక్ మా భాష మాట్లాడుతూ పెండింగ్లో ఉన్న డి ఏ లు, సిపిఎస్ రద్దు, సమగ్ర శిక్ష ఉద్యోగుల సమస్యల పరిష్కారం పై ప్రభుత్వం వెంటనే జీవోలు విడుదల చేయాలని కోరారు. వేతన సవరణ సంఘాన్ని నియమించి రెండేళ్లు కావస్తున్నా ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, వెంటనే ఉద్యోగ ఉపాధ్యాయులకు నూతన వేతన సవరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు రాష్ట్ర నాయకులు కెవి సత్యనారాయణ, ఆర్ శ్రీనివాసరావు జిల్లా, మండల నాయకులు పాలూరి అంజయ్య, మైసయ్య, పుత్లీబేగం, అనూష, బిల్లా రామనాథం, శ్రీనివాస్ కుమార్, జయరామ్, కళింగ రెడ్డి, కె వెంకటేశ్వరరావు, దేవిశెట్టి రవి తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి బియ్యం అందజేత



**ఆలేరు, జనవరి 6 (ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలోని బీసీ కాలానికి చెందిన బొల్లి అశోక్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం నాయకులు పరామర్శించి వారికి తమ సంఘం తరపున రూ.10,000 ఆర్థిక సాయం అందజేశారు. సోమవారం వారి కుటుంబ సభ్యులకు సంఘం తరపున ఆర్థిక సాయం అందజేసిన పాశికంటి ఉపేందర్ మాట్లాడుతూ తమ సంఘం సభ్యుడైన బొల్లి అశోక్ అకస్మాత్తుగా మరణించడం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి తమ సంఘం అండగా ఉంటామని అన్నారు.

# అయ్యప్ప స్వామి దేవాలయంలో ఇరుముడి మహోత్సవం

**నల్గొండ జనవరి 6 (ప్రజా జ్యోతి)** అయ్యప్ప స్వామి దేవాలయంలో సోమవారం ఇరుముడి మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 41 రోజు దీక్షలు చేసిన అయ్యప్ప స్వాములు శబరిమల వెళ్ళేందుకు ముందు అయ్యప్ప స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించి ఇరుముడి కట్టుకున్నారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాసరెడ్డి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుమ్మల మోహన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, కౌన్సిలర్ లు బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి, కేసాని వేణుగోపాల్ రెడ్డి, పాల్గొని అయ్యప్ప స్వాములకు దండలు వేసి కానుకలు సమర్పించారు. ఈ కార్యక్రమంలో గురు స్వాములు శ్యామ్, కొలనుపాక రవికుమార్, కంజర శీను, బుర్రి కార్తీక్ రెడ్డి, వంగాల అనిల్ రెడ్డి, బండా శ్రీకాంత్ రెడ్డి, పురుషోత్తం రెడ్డి, జగిని వెంకన్న, వెంకట్ రెడ్డి,మురళి తదితరులు పాల్గొన్నారు.



# వసతి గృహాలలో నూతన మేనూ అమలు చేయాలి



* అమలు చేయని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలి
* బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు అయితగొని జనార్దన్ గౌడ్

**నల్గొండ, జనవరి 6 (ప్రజా జ్యోతి)** నల్లగొండ జిల్లాలోని వసతి గృహాలలో నూతన మేను ను వెంటనే అమలు చేయాలని బీసీ విద్యార్థి సంఘం నల్లగొండ జిల్లా అధ్యక్షులు అయిత గోని జనార్ధన్ గౌడ్ డిమాండ్ చేశారు. వసతి గృహాలలో నూతన మేనును అమలు చేయాలని కోరుతూ సోమవారం నల్లగొండ జిల్లాకు వచ్చిన బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయ దేవి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కొత్త మెనూని సంక్షేమ వసతి గృహాలలో అమలు పరచకుండా అధికారులు అలసత్వం వహిస్తున్నారని ఆరోపించారు. అలాంటి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్న సంక్షేమ వసతి గృహాలలో ఇరుకు గదుల్లో వసతి పొందుతున్న విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని, వారిని అనారోగ్య సమస్యలు వేధిస్తున్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, కళాశాలలకు సొంతభవనాలని నిర్మించాలని పెండింగ్లో ఉన్న ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను కూడా తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. రాబోయే స్థానిక సంస్థల్లో బిసి లకు 55 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ విద్యార్థి సంఘం నాయకులు బచ్చనబోయిన సాయికుమార్ యాదవ్, అఖిలేష్ యాదవ్, రవికుమార్ గౌడ్, పృధ్విరాజ్,మహేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి గొంతుకలు లక్ష డప్పులు ప్రదర్శన విజయవంతం చేయండి

**మఠంపల్లి జనవరి 06 ప్రజా జ్యోతి:** మఠంపల్లి మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జి బచ్చలకురి ప్రసాద్ ఆధ్వర్యంలో గత 30 సంవత్సరాలుగా ఎమ్మార్పీఎస్ ఉద్యమంతో సామాజిక న్యాయంతో అలుపెరగని పోరాటం చేస్తూ ఎస్సీ మాదిగ మరియు ఉప మాదిగ కులాలకు విద్యా ఉద్యోగ అన్ని రంగాలలో భారత రాజ్యాంగంలో పొందుపరిచిన అన్ని కులాలకు జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్లలో ఎవరి వాటా వారికి దక్కాలని నిరంతరంగా మందకృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం చేస్తే సుప్రీంకోర్టు తీర్పు అనంతరం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏబిసిడి వర్గీకరణ త్వరగా చేయాలని వెయ్యి గొంతుకుల లక్ష డప్పుల ప్రదర్శనను చలో హైదరాబాద్ ద్వారా మాదిగల మండే గుండెచప్పుడు కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని అందుకు మాదిగలు మాదిగ కళాకారులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఇట్టి కార్యక్రమ అనంతరం మండల మాదిగ కళాకారుల కమిటీ ఎన్నిక చేయడం జరిగింది.మాదిగ కళాకారుల మండల అధ్యక్షులుగా సత్తారపు శివ మాదిగ,ఉ పాధ్యక్షులుగా గుండెపంగు గోపి మాదిగ,ప్రధాన కార్యదర్శిగా చడపంగు కృష్ణమాదిగ,అధికార ప్రతినిధిగా బచ్చలకూరి నాగేష్ మాదిగ,కోశాధికారిగా శాంతి కుమార్ మరియు కార్యవర్గ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఇరుగు ప్రభు,ఎంఎస్పి మండల అధ్యక్షులు వెంకటేశ్వర్లు చిన్నపంగు ఆదినారాయణ నందిపాటి సైదులు ఏలేటి జయరాజు కొమ్ము కరుణాకర్ కొమ్ము వీరబాబు గుండే పంగు నాగార్జున ఊబ్బేపల్లి శ్రీనివాస్ కొత్తపల్లి గణేష్ చిన్న పొంగు లాజరు కటికం కనకయ్య కొత్తపల్లి ప్రశాంత్ పాతకోటి వెంకటేశ్వర్లు ఇరుగు సన్ని నందిపాటి రాంబాబు అమరవరపు నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# యువతి అదృశ్యం ..కేసు నమోదు



నిడమనూరు, జనవరి 06 (ప్రజాజ్యోతి): యువతి అదృశ్యమైంది. ఈ సంఘటన నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామపంచాయతీ పరిధిలో జరిగింది.సోమవారం నిడమనూరు ఎస్ఐ గోపాల్ రావు తెలిపిన వివరాల ప్రకారం.. నిడమనూరు మండలంలోని తుమ్మడం గ్రామానికి చెందిన జోగునూరి మానస (22) నాలుగు సంవత్సరాల కిందట నరేష్ ను ప్రేమ వివాహం చేసుకుంది. గత కొద్ది రోజులుగా భార్య భర్తల మధ్య తగాదాలు జరుగుతున్నాయి. ఈ క్రమంలో సోమవారం ఉదయం 5:30నుంచి మానస కనబడలేదు.ఆమె ఫోన్ కూడా స్వీచ్ ఆఫ్ రావడంతో గ్రామంలో చుట్టపక్కల,బంధువులు, స్నేహితులు ఇళ్ల వద్ద వెతికినా ఆచూకీ లభించలేదు. ఎత్తు 4.7 పీట్లు ఉన్న మానస ఇంటి నుంచి బయటకు వెళ్లిన సమయంలో ఏరుపు రంగు పంజాబ్ డ్రెస్, తెలుపు రంగు ప్యాంటు ధరించి ఉందని కుటుంబ సభ్యులు తెలిపారు. మానస తల్లి పోతుగంటి పద్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ గోపాల్ రావు తెలిపారు.

# సబ్సిడీపై పెసర విత్తనాల పంపిణీ

**హాలియా,జనవరి6(ప్రజా జ్యోతి) :** అనుముల మండలానికి ఎన్ ఎఫ్ ఎస్ ఎమ్ పథకం ద్వారా రెండు క్వింటాళ్ల పెసర విత్తనాలు ప్రాథమిక సహకార సంఘం అనుముల యందు అందుబాటులో ఉన్నాయని మండల వ్యవసాయ అధికారి సరిత సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.పెసర పంటకు విత్తనాలు కావలసిన రైతులు నాలుగు కిలోల బ్యాగుకు 100 రూపాయలు సబ్సిడీ పోను రైతు వాటా కింద 492 రూపాయలు చెల్లించి తీసుకోవాలన్నారు. ఎస్ఆర్ విత్తనాలు కావాల్సిన రైతులు ఆధార కార్డు పట్టా పాస్ బుక్ జిరాక్స్ లను తీసుకువచ్చి సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని పేర్కొన్నారు.

## డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన డీజేఎఫ్ సంఘం పత్రిక విలేకరులు

**అడ్డగూడూర్ జనవరి 6 (ప్రజాజ్యోతి)** సామాజిక తత్వవేత్త,అందరికి ఎల్లప్పుడు అందుబాటులో ఉంటూ ప్రజల మనిషిగా పేరుపొంది ఎంతోమంది పేదలకు లక్షల ఖర్చులలో ప్రైవేటు వైద్యం అందక నిస్సహాయంగా ఎదురుచూస్తున్న వారికి తనవంతుగా తక్కువ ఖర్చుతో అధునాతన అత్యాధునిక వైద్యం అందిస్తున్న పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్న తుంగతుర్తి నియోజకవర్గం శాలిగౌరారం మండలం తుడిమిడి గ్రామం లో ఒక నిరుపేద గౌడ కుటుంబంలో జన్మించి ఉన్నత చదువులు చదివి నిరుపేద ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్న ,పవన్ సాయి హాస్పిటల్స్ అధినేత ఆలెటి శ్రీనివాస్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర మరియు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసిన అడ్డగూడూర్ మండల డెమోక్రటిక్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (డి జె ఎఫ్) పత్రిక విలేకరులు చింత సుధాకర్ బాలెంల పరశురాములు నిర్మాల వెంకటేష్ కడియం రవివర్మ నిర్మాల సందీప్.

